సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
గురువారం | 25 జనవరి 2024 | పేజీలు 8

తిరుపతిలో

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం







**తిరుపతి, మేజర్ న్యూస్**

.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతి లో నిర్వహించే ఇండియా టు డే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొనడానికి బుధవారం సాయంత్రం 4.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కె.నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, టూరిజం, సాంస్కృతిక, యువజన క్రీడల శాఖ మంత్రి ఆర్కె రోజా,జడ్పీ చైర్మ న్ గోవిందప్ప శ్రీనివాసులు,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ విజయనంద రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి,తిరుపతి, చిత్తూరు ఎస్పీలు పరమేశ్వర రెడ్డి, రిశాంత్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హ రిత, జాయింట్ కలెక్టర్ శుభం బనల్స్, చిత్తూరు, తిరుపతి, పార్లమెంట్ సభ్యులు యన్ .రెడ్డెప్ప, యం.గురుమూర్తి, ఎమ్మెల్సీలు, సిపాయి సుబ్రహ్మణ్యం, భరత్, పి.చంద్రశేఖర్‌రెడ్డి,



మిగతా 2



సుధాయాదవ్ అను నేను..

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను

- చంద్రగిరి నియోజకవర్గం టిడిపి బీసీలకు కేటాయిస్తుంది.
- మాజీ మంత్రి గల్లా అరుణకుమారి శిష్యుడుగా
- 21 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉంది.
- నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు.
- చంద్రగిరి ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారు.
- దొంగ ఓట్లు గుర్తించేందుకు ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేశాను.



**చంద్రగిరి మేజర్ న్యూస్**

త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను చంద్రగిరి నియోజకవర్గ గురించి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బడి సుధాయాదవ్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామంలో ఆయన నివాసంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను గత 15 రోజులుగా నియోజకవర్గంలోని ఆత్మీయులు అందరిని రాజకీయ పార్టీలకు అతీతంగా కలవడం జరిగిందన్నారు. ఆత్మీయులంతా మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు.

మిగతా 2

పైసలిస్తే చాలు... ఏ భూమైనా

# మీపేరున మారుస్తాం..!

మామా...అంటాం! మందు...పోయిస్తాం.... పైసలిస్తే చాలు...ఎవరి భూమైనా మీపేరున మారుస్తాం...పండుగ అయినా పనిచేయిస్తాం...విలేకరి వివరణ అడిగితే బెదిరిస్తున్నాడంటాం... ఇవి మీకు ఎందుకు చెబుతున్నామన్నారనుకుంటున్నారా.... ఎందుకంటే చారాల గావ్ర పంచాయతీ పరిధిలోని జంగాల పల్లికి చెందిన అగ్గిదేవర రమేష్ ఓ గ్రామ రెవెన్యూ అధికారిని మామా... మామా అంటూ ఎక్కడ అసైన్‌మెంట్ భూములను .. మరికొందరి సెటిల్ మెంట్ భూములను గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తూ... మీడీయా పత్రినిధులను బెదిరిస్తూ... తన పబ్బం గడుపుకుంటున్న అగ్గి దేవర ఇంత ధైర్యం ఎలా వచ్చింది. అధికారుల నిర్లక్ష్యమా.. పాలకుల అలసత్వమా....






చౌడేపల్లి (మేజర్ న్యూస్)

మండలం లోని చారాల గ్రామ పంచా యతీ నందు ఏడు పల్లెలు కలవు. అందులో ఎక్కడ కావాలన్నా మీరు పైసలిస్తే అసైన్‌మెంట్ భూమైనా? సెటిల్ మెంట్ భూమైనా? మీ పేరున వెబ్ ల్యాండ్‌లో మార్చేస్తాం. దానికి తగినట్లు రికార్డులు సృష్టిస్తాం.

**వివరాలు ఇలా ఉన్నాయి** ...

చారాల గ్రామ పంచాయతీ జంగాల పల్లికి చెందిన అగ్గిదేవర రమేష్ అనునిత్యం గ్రామరెవిన్యూ అధికారి సిద్దయ్య ను మామా మామా అంటూ పిలుచుకుంటూ గ్రామంలో గల కొందరి అసైన్ మెంట్ భూములను,కొందరి సెటిల్ మెంట్ భూముల ను గుట్టుచప్పుడు కాకుండా ఎవరికి అనుమానం రాకుండా ఎక్కువ మొత్తంలో కాకుండా ఐదు సెంట్లు,పదిసెంట్లు ఇలా దాదాపు పది నుంచి పదిహేను మంది కి సంబందించిన భూములను

మిగతా 2

కుల, మతాలకు అతీతం..

# అర్హతే ప్రామాణికం

- మహిళా సాధికారతలో.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శం
- తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- పాకాలలో రూ.10.47 కోట్ల నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నిధుల చెక్కు అందజేత
- చంద్రగిరిలో నాలుగో విడత రూ.11.61 కోట్ల వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేత
- రూ.19 కోట్ల నిధులు..
- పాకాలలో అభివృద్ధి పనులు
- చంద్రగిరిలో రూ.40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి.. రెట్టింపు స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం

చంద్రగిరి, మేజర్ న్యూస్

మిగతా 2



మొదటిపేజీతరువాయి....

# తిరుపతిలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

తిరుపతి ఎమ్మెల్యే మరియు టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి,చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట,చిత్తూరు, సత్యవేడు,కోడూరు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బి. మధుసూధన రెడ్డి సంజీవయ్య, ఆరణి శ్రీనివాసులు, అదిమూలం, కె.శ్రీనివాసులు, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# కుల, మతాలకు అతీతం.. అర్హతే ప్రామాణికం

కులం చూడలేదు.. మతం చూడలేదు.. ఏ పార్టీకి చెందిన వారని అసలే చూడలేదు.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆదర్శ సీఎంగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేశారని కొనియాడారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల, చంద్రగిరిలో వేర్వేరుగా వైఎస్సార్ ఆసరా నిధులు విడుదలపై స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్, వైఎస్ఆర్సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాకాలలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా నిధులు రూ.10.47 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. అలాగే చంద్రగిరిలో రూ.11.61 కోట్ల వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. అంతకుముందు మహిళలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. హారతులు పట్టి ఆనందం వ్యక్తం చేశారు. పాకాలలో మహిళలు స్వయం ఉపాధితో రూపొందించిన వస్తువులు, ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మోహిత్ రెడ్డి సందర్శించారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన భోజనాలను సంతృప్తిగా ఆరగించారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలతో కూడిన బోర్డ్ లను ఆవిష్కరించారు. అంతకుముందు పార్టీ పతాక అవిష్కరణలు వేడుకగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. అక్క చెల్లెమ్మలు బాగుంటేనే ఆ కుటుంబం, ఆ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఆసరా తో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. మహిళలు ఆర్థిక బలోపేతం దిశగా ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో వర్తింప చేస్తున్నారని.. అక్క చెల్లెమ్మల పక్షపాతిగా నిలుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఆరోపించారు. సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేసిన అంశాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన పార్టీని ఆధరించాలని అక్క, చెల్లెమ్మలను కోరారు. మేనిఫెస్టో ను భగవద్గీత, కురాన్, బైబిల్ గా భావించి ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ అని పేర్కొన్నారు. విద్యా ప్రదాతగా, రైతులకు భరోసా కల్పిస్తూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3 వేల పెన్షన్ అందిస్తున్నట్లు తెలిపారు.

**మోసపూరిత హామీలు నమ్మొద్దు..**కిలో బంగారం, కారు ఇస్తామని హామీలు గుప్పిస్తారు.. కానీ ఆ హామీల అమలు.. ఆచరణ సాధ్యమా కాదా అని ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ.. గతంలో జరగని అభివృద్ధి.. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష నా యకుడు ఎక్కడ నుంచో రావాలి.. కరోనా సమయంలో కన్పించిన దాఖ లాలు లేదన్నారు. నేను ఎక్కడో పుట్టి ఇక్కడకు రాలేదు.. నేను చంద్రగిరి నియోజకవర్గంలోనే పుట్టాను.. స్థానికంగా ఉంటూ.. నిరంతరంగా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి రెడ్డి కరోనా కాలంలో ప్రజలకు అండగా నిలిచి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కాను కలను అందిస్తున్నట్లు తెలిపారు. నాన్న అడుగుజాడల్లో నడుస్తా.. ఎమ్మె ల్యేగా ఆశీర్వదించండి.. రెట్టింపు స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పాలన అం దిస్తామని స్పష్టం చేశారు. పాకాల పంచాయతీలో రూ.19 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చంద్రగిరిలో రూ.40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**బీగాల అరుణ మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు**

కార్వేటినగరం (మేజర్ న్యూస్) కార్వేటి నగరం మండలం కేపీ అగ్రహారం పంచాయతీ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల రమేష్ మాతృమూర్తి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, జన పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, రాజేందర్ రెడ్డి వాసు దేవరెడ్డి, నాగేశ్వరరాజు, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, నిధి మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుజిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ,నియోజకవర్గపు బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి మహా హెచ్ డి ప్లస్ సిమెంట్

**మహా మన్నికకు మరో రూపం హెచ్ డి ప్లస్ సిమెంట్ : ఈడి ఎస్ సాంబశివరావు**

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :దశాబ్దాల కాలంగా నిర్మాణ రంగంలో తనకంటూ ప్రఖ్యాత పేరును సంపాదించుకున్న మహా సిమెంట్, మరింత దృఢత్వంతో నిర్మాణ రంగంలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా మహా సిమెంటు నూతన ఉత్పాదన మహా హెచ్ డి ప్లస్ సిమెంటును మార్కెట్లోకి విడుదల చేస్తున్నామని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సాంబశివరావు తెలిపారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మహా హెచ్ డి ప్లస్ సిమెంటుతో బలమైన నిర్మాణాలు, బహురార్ధక ప్రయోజన నిర్మాణాలకు చాలా బాగా ఉపయోగపడుతుందన్నారు. 1500 కోట్లతో నాలుగో యూనిట్ ను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించడం జరిగిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్మాగారాలతో కలిపి కంపెనీ సామర్థ్యం 12.35 ఎంటిపిఎ వద్ద ఉందన్నారు. దేశంలోని 11 రాష్ట్రాలలో మహా సిమెంట్ కంపెనీ 8 వేలకు పైగా నిబద్ధత గల డీలర్ నెట్వర్క్ కలిగి ఉందన్నారు. 26 సంవత్సరాల నుండి మహా సిమెంటు ప్రయాణం వివిధ రకాలైన సిమెంటును వినియోగదారులకు, నిర్మాణరంగ సంస్థలకు అందిస్తూ ప్రజాభిమానాన్ని చురగొనిందన్నారు. మహా బ్రాండ్ బాగా ప్రసిద్ధి చెంది అనేక వాతావరణాలను, ప్రతికూల వాతావరణలను తట్టుకుని నిలబడగలరని నిరూపించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హెడ్ శివరాం ప్రసాద్, సీనియర్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ విజయ్ వర్ధన్ రావు, జాయింట్ సేల్స్ ప్రెసిడెంట్ కిషన్ రావు, కర్నూలు యూనిట్ హెడ్ గురువిరెడ్డి పాల్గొన్నారు.



మొదటిపేజీతరువాయి....

# సుధాయాదవ్ అను నేను..

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను

త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తాను తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన ప్రకటించారు. 21 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న బీసీ నాయకుడుగా, మాజీ మంత్రి గల్లా అరుణ్ కుమారి శిష్యుడుగా ఎమ్మెల్యే టికెట్ కోసం మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ను, అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును కలిసి అభ్యర్థించడం జరిగింది అని చెప్పారు. ప్రస్తుతం నా పేరు పరిశీలనలో ఉందని, నియోజకవర్గంలో బీసీల ఓటర్లు అత్యధికంగా ఉన్నందున తనకే టికెట్ వస్తుందని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని, ఎన్టీ రామారావు ఉన్నప్పుడు కూడా బీసీలను గౌరవించిందని చెప్పారు. అదే తరహాలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలిసి బీసీలను గౌరవిస్తూ చంద్రగిరి నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయిస్తారని ఆయన స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో ప్రకటన వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పెద్దలను ఒప్పించి ఎమ్మెల్యేగా టికెట్ తెచ్చుకునే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నట్లుగా ఆయన వివరించారు. తనకు గల్లా అణుకుమారి వారి కుటుంబం ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు కొత్త కాదని గతంలో గల్లా అరుణ కుమారి మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులతో పరిచయాలు ఉన్నాయని, తనకు ఇప్పటికిప్పుడే టికెట్ ఇస్తే కూడా అందరిని కలుపుకొని టిడిపి విజయానికి కృషి చేస్తామని చెప్పారు.

ఎమ్మెల్యే నియంతగా వ్యవహరిస్తున్నారు... నియోజకవర్గంలో కొన్ని సంఘటనలు నా మనసును కలచివేశాయని బడి సుధా యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సందర్శించడం జరిగిందని ఆయన వివరించారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం సందర్భంగా శిలాఫలకంలో ఎమ్మెల్యే పేరు మాత్రమే ఉండడం దారుణమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ,ఎంపీపీ ,ఎవరి పేర్లు లేని కూర్చునే బల్లలు వీధి సూచిక బోర్డులు కనిపించాయని చెప్పారు.చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,మోహిత్ రెడ్డి తుడ నిధులతో నిర్మించిన పేర్లు ఉండడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాక్షేత్రంలో ఉన్న నిరంకుశ పాలనలో ఉన్నామని అర్థం కావడం లేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి ఇతర నాయకులను పేర్కొన్నారు.రాజకీయాల్లో నేనేంటో ఇప్పటికే ఓ ఓ గుర్తింపు ఉంది.తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రత్యర్థులపై 572 ఓట్లను మెజార్టీతో గెలవడం జరిగిందని చెప్పారు. నన్ను ఓడించాలని స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించి దాదాపు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాను గెలవడమే కాకుండా 12 వార్డుల్లో 10 వార్డులు గెలిచి నా సత్తాను చూపించానని అయన చెప్పారు. ఎంపీటీసీగా కూడా అత్యధిక మెజారిటీతో గెలిచానని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలను తనకు గల్లా అరుణకుమారి శిష్యుడుగా ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు.

## పైసలిస్తే చాలు... ఏ భూమైనా

# మీ పేరున మారుస్తాం..!

మొదటిపేజీతరువాయి....

గ్రామ రెవిన్యూ అధికారి,వెబ్ ల్యాండ్ కంపూటర్ ఆపరేటర్ తో కుమ్మక్కై 1బిలు అగ్గిదేవర రమేష్ ,అగ్గిదేవర వెంకటప్ప,అగ్గిదేవర తులసి పేరున వచ్చేవిధముగా చేసేశారు.ఐతే గ్రామ రెవిన్యూ అధికారి మ్యూటేషన్ పెట్టడం ,అన్నీ కరెక్టుగా ఉ న్నా యని తాహాశిల్దార్ వారికి రెకమెండ్ చెయ్యడం ప్రస్తుతం తాహాశిల్దార్ ఎన్నికల హడావుడి లో ఉండి సంతకాలు చెయ్యడం ,కంప్యూటర్ ఆపరేటర్ డిజి టల్ సిగ్నేచర్ పెట్టించడం ఇలా ఒకరి పేరున గల భూమి ఇంకొక్కరి పేరున మారడం సునాయాసం గా జరుగుతున్నాయి

కాబట్టి అమాయకుల భూములను మార్చడమే ప్రధానం గా చేసుకుని వి.ఆర్.ఓ సిద్దయ్య ఈ తతంగం అంతా నడిపాడు అంతే కాదండోయ్ ఒక రిటర్డ్ మహిళా ఉపాధ్యాయురాలు సరళ కుమారికి చెందిన భూములు సైతం వాళ్ళకు భాగపరిష్కరం ద్వారా వచ్చిన భూములను సైతం అక్కడ రెండు సెంట్లు,ఇంకోచోట మూడు సెంట్లు ఇలా చాలా చోట్ల సదరు మహిళా ఉపాధ్యాయురాలి భూములను కూడా మార్చడం జరిగింది.ఆవిడ వయస్సు పైబడి కార్యాలయాల చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతుంది.ఒకే ఇంట్లో భార్య పేరున అసైన్ మెంట్ భూమి,భర్త పేరున అసైన్ మెంట్ భూమి,తండ్రి పేరున అసైన్ మెంట్ భూమి ఇది ఎలా సాధ్యం.అసైన్ మెంట్ ఆక్ట్ ప్రకారం ఒక కుటుంబంలో భార్య ,భర్త లకు భూములు ఇవ్వకూడదు.అంతే కాదండోయ్ ఎవరి పేరున భూములు ఉంటే వారి పేరున అసైన్ మెంట్ భూములు ఇవ్వకూ డదు. ఇక్కడ అలా కాదండోయ్ అతను వడ్డీలకు అప్పులిస్తున్ననూ అతడు బిపియల్ కుటుంబానికి చెందినట్లే అతనికి అసైన్ మెంట్ భూములు మం జూరీ చేస్తున్న వి.ఆర్.ఓ.గ్రామానికి ఎక్కడి నుండో వలసలు వచ్చి ఇక్కడ ఎవరిదైనా ఆధార్ కార్డు పెట్టి ఆధార్ కార్డు మార్చుకుంటే వారు పైసలిస్తే రేషన్ కార్డు మంజూరీ చేస్తాడు.ఇదే గ్రామం లో పుట్టి,ఇక్కడే పెరిగిన వాళ్ళకు సవా లక్ష అడ్డంకులు చూపిస్తాడు.జగనన్న ఇంటి నిర్మాణానికి పట్టా కావాలంటే పదివేలు ఇవ్వాల్సిందే.అంతే కాదండోయ్ ఇతను వి.ఆర్.ఓ గా చార్జ్ తీ సుకున్నప్పటి నుండి ఎటువంటి అనుమతులు లేకు ండా ఓదుల పేట,జంగాల పల్లి,చారాల నందు ఎ న్నో చింతచెట్లు నరివే యించడం జరిగింది.అంతే కా కుండా కాశీవిశ్వేశ్వర స్వామి వారి మాన్యం లో గల చింత చెట్లను సైతం రోడ్డుకు ,విద్యుత్ స్థం బాలు వేస్తున్నారని చారాల లో ఒక ప్రముఖ నాయ కుడు చెప్పాడని నరికివేయించాడు.అంతే కాకుండా సదరు నాయకుడికి కూడా భూముల విషయం లో అవక తవకలు జరిగినట్లు గ్రామం లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇతనికి పూటుగా మద్యం సేవి ంచడానికి డబ్బులిస్తే చెరువులను సైతం ఆక్రమి ంచుకో వచ్చును,చెరువులలో సైతం అక్రమంగా మట్టి తరలించవచ్చును.ప్రభుత్వ డ్రైనేజిని ఒక నా యకుడు పూడ్చివేసి దానిపైన ప్రహరీ నిర్మించాడని సచివాలయానికి పిర్యాదు వస్తే ఆ స్థలం గ్రామ పంచాయతీకి చెందినదా ?కాదా ? అని తేల్చలేక అవతలి వ్యక్తి కి సరెండరై గత సంవత్సర కాలం నుండి ఈ సమస్యను నాన్చుతున్నాడు.ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని ప్రముఖ దినపత్రిక విలేకరి వి.ఆర్.ఓ ను వివరణ అడగాలని చరవాణి లో సంప్రదించగా నన్ను విలేకరి బెధిరిస్తున్నాడని వి.ఆర్.ఓ అగ్గిదేవర రమేష్ కు తెలియజేశాడు.అగ్గిదేవర రమేష్ ఈ విషయం పై స్థానిక దినపత్రిక విలేకరిని బెదిరించడం జరిగింది.స్థానిక దినపత్రిక విలేకరి తమ ఉన్నతాధికారులతో సంప్రధించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశాడు.వెబ్ ల్యాండ్ ద్వారా 1బి లు చేసిన వి.ఆర్.ఓ ,వెబ్ ల్యాండ్ కంప్యూటర్ ఆపరేటర్,అగ్గిదేవర రమేష్ భూ ములను తాహాశిల్దార్ వారు రివర్స్ చేస్తుంటే వీరివద్ద నిజమైన పత్రాలు ఉంటే గనుక ఎందుకు ఆక్షేపణ చేయరు.అగ్గిదేవర రమేష్ వద్ద కొనుగోలు దస్తావేజులు ఉన్నాయి అంటున్నారు భహిర్గతం చేయ్యాల్సిన అవసరంఉంది..వాటికి సంబందించిన ఈ.సి లు భహిర్గతం భహిర్గతం చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉందని,వి.ఆర్.ఓ దస్తావేజులు ,ఈ. సి లు లేకుండా ఎలా మ్యూటేషన్ పక్రియ చేస్తాంని,మామా....మామఅంటూ మందు...మందులు పో యిస్తే ఏమైనా చేస్తారా అంటూ ప్రజలు గుసగుస లాడుచున్నారు. .ఇతను వి.ఆర్.ఓ గా చార్జ తీ సు కున్నప్పటి నుండి ఇలాంటి అక్రమాలకు తావి స్తూ,అక్రమార్కులను పెంచి పోషిస్తున్నట్లు వాపోతున్నారు.

# డ్రైవర్లు ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతున్నారు

## ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,



ఆర్టీసీ డ్రైవర్ల సమావేశ దృశ్యం

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డ్రైవర్స్ దినోత్సవం ఘనంగా జరిపారు. డ్రైవర్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆర్టీసీ డ్రైవర్లుకు అంజూరు తారక శ్రీనివాసులు డ్రైవర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డిపో మేనేజర్ రాజు వర్ధన్ తో కలిసి ఆర్టీసీ డ్రైవర్లకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దైనందిక జీవితంలో డ్రైవర్లు ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతున్నారని, ప్రధానంగా ఆర్టీసీలో డ్రైవర్లకు పని భారం అధికంగా ఉండడం, డబల్ డ్యూటీలు చేయాల్సి రావడం, అద్వాన స్థితిలో రోడ్లు ఉండడం, పెరిగిపోయిన వాహన రద్దీ మూలంగా అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత డ్రైవర్ల పై పడింది అన్నారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు తమ కుటుంబాల కన్నా చివరికి తమ ప్రాణాల కన్నా మిన్నగా ప్రయాణికుల ప్రాణాలను భావిస్తూ అనుక్షణం అప్రమత్తంగా వ్యవ హరిస్తూ ప్రయాణికులను గమ్యం స్థానానికి చేరుస్తున్నారని వారి విధుల నిర్వహణ నిరూపమానం అని కొనియాడారు. అనేక మంది డ్రైవర్లు బస్సు నడుపుతున్న సమయంలో గుండెపోటు వచ్చిన ప్రయాణికులను సురక్షితంగా ఉండేలా జాగ్రత్త పడి తదుపరి తమ పరిస్థితి చూసుకుంటున్నారని వారి నిబద్ధత ఏ పాటిదో తెలియజేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులు స్పందించి డ్రైవర్ల పై ఒత్తిడి లేని విధంగా విధులు ఇవ్వాలని కోరారు. డిపో మేనేజర్ రాజు వర్ధన్ మాట్లాడుతూ ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ సక్రమంగా విధులు నిర్వహిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు కు చేర్చుతున్న డ్రైవర్ల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్ కు మార్,డిఎం రాజవర్ధన్ రెడ్డి,జి పి ఎస్ ఆచారి,టి ఎల్ మూర్తి చలంఎస్ కుప్పయ్య,పి ఆర్ బాబు, జె మురళి, చంద్ర, మణి, పి పట్టాభి, ఎడి బాబు,ఆరుముగం, వికె బాబు, మన్యం, రియాజ్,ఎస్ సి ఎస్ రావు, వై డి కుమార్, శ్రీ వేంకటేశ్వరులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎస్సైగా నాగరాజు



కార్వేటినగరం(మేజర్ న్యూస్) : కార్వేటి నగరం ఎక్సైజ్ ఎస్సైగా నాగరాజు బాధ్య తలు చేపట్టారు. ఇతను పుత్తూరు ఎక్సైజ్‌పోలీస్ స్టేషన్ నుంచి బదలిపై కార్వేటి న గరం వచ్చారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీదుర్గయ్య బాధ్యతలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల లో నాటు సారా అరికట్టా మని తెలిపారు.

## ఆకుల ముని లక్ష్మమ్మ సేవలు మరువలేనివి

### మంత్రి రోజా:

కార్వేటి నగరం (మేజర్ న్యూస్) : కార్వేటి నగరం మండలం సిడి కండ్రిగ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆకుల ముని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో శుభ స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ సామి , యువజన పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా డైరెక్టర్ వి వి వినాయక్ ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు, సినీ రచయిత ఆకుల శివ గారి తల సినీ ప్రముఖులు విచ్చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, రాష్ట్ర మహిళా నాయక రాలు కృపా లక్ష్మి, స్థానిక సర్పంచ్ ధనం జయవర్మ, ఆకుల మంగమ్మ గోపి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, హాజరయ్యారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రము ఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి., బీజేపీ ఏపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ., మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు., తెలంగాణ తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి., గోవా రవాణా మంత్రి మావిన్ గొడిన్హోలు వేర్వేరుగా స్వామి వా రి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనా నం తరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం అందించగా%ా%ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా హృదయంలో నిలిచిన వ్యక్తని కొనియాడారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సారథ్యం వహించడం రాజశేఖర్ రెడ్డి వచ్చినట్లే బావిస్తున్నామన్నారు. ఆ యనలోని అన్ని లక్షణాలు వైఎస్ షర్మిలలోను కనిపిస్తున్నాయని తెలిపారు. వైఎస్ షర్మిల నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమ న్నారు.ఏపీలో నాయకులంతా వైఎస్ షర్మిలకు పూర్తి స్థాయిలో


శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

### విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలలో పాఠ్యాంశాలు, మౌలిక వసతులతో మెరుగైన విద్యాబోధనను విద్యార్థులకు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన అభివృద్ధి వసతులపై ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యాశాఖ అధికారుల బృందం, నగరపాలక సంస్థ కమిషన్ హరిత తో కలసి ఎస్వీ జేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను క్షుణంగా పరిశీలించి, ఆధునీకరణతో పాటు మౌలిక వసతులు బాగున్నాయని విద్యాశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. హైస్కూల్లోని తరగతి గదులను, డిజిటల్ బోర్డులను పరిశీలించారు. నాడు నేడు ద్వారా అభివృద్ధి పరిచిన తరగతి గదుల నిర్మాణాలను, మరుగుదొడ్ల పనితీరును, అ నోటీస్ బోర్డు ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం, బూట్లు, పుస్తకాలు, బ్యాగులను ఇచ్చే కేటగిరిని ప్రసంశించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ఆర్వో సిస్టమ్ పనితీరును పరిశీలించి, స్వయంగా ఆ నీరు త్రాగి బాగున్నాయని కితాబ్ ఇచ్చారు. ప్రతిరోజు విద్యార్థులకు రోజుకోక రకం అందిస్తున్న భోజనం వివరాలను బృందం తెలుసుకొని, భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడి వెంకటకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, ఎంఈవో భాలాజి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఎస్సై దస్తగిరికి సీఐగా పదోన్నతి



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం ఎస్సై దస్తగిరి పదోన్నతి పై సీఐ పొందారు. సందర్భంగా కార్వేటినగరం మండలం చెందిన వివిధ పార్టీల నాయకులు దస్తగిరి అభినందించారు. మండలానికి చేసిన సేవలను మరువలే మన్నారు.

# పురాతన సాంప్రదాయల ఉత్సవాలు పునరుద్ధరణకు కృషి


చైర్మన్ కి వినతి పత్రం ఇస్తున్న బిజెపి నేతలు

## దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,

**శ్రీకాళహస్తీ మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తై అమావాస్య నాడు పవిత్రమైన భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవాలు నిర్వహించాలని హిందూ ధార్మిక మండలి సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. హిందూధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కలిసి భరద్వాజ తీర్థంలో తై అమావాస్యనాడు స్వామి అమ్మ వార్లు తెప్పోత్సవం నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీని వాసులు స్పందిస్తూ తాము ఇప్పటికే ధర్మకర్తల మండలి తరపున 1885లోనే భరద్వాజ తీర్థంలో ఉత్సవం నిర్వహించినట్టు శ్రీకాళహస్తి స్థల పురాణం పుస్తకంలో ఉందని, ఈ విష యాన్ని స్థానాచార్యులు దృష్టికి తీసుకువెళ్లి ఉత్స వాన్ని పునర్దన చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ ఏడాది తై అమావాస్య నాడు వరదరాజుల స్వామి ఉత్సవాన్ని నిర్వహించలేకున్నాం కనుక స్వామి అమ్మవార్లు తెప్పోత్సవాన్ని భరద్వాజ తీర్థంలో నిర్వహించే విధంగా తగు చర్యలు చేపట్టాలని స్థానాచార్యులు ప్రధాన అర్చకులను ఆలయ అధికారులను కోరినట్లు వివరించారు. ఆలయంలో పురాతన ఆచార సంప్రదాయ ఉత్సవా లను పునరుద్ధరణ చేసే విధంగా కృషి చేస్తున్నట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. హిందూధార్మిక మండల వైపు నుంచి కూడా స్థానాచార్యులను కలిసి విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఈ ఏడాది భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మ వార్లు తెప్పోత్సవం జరిగే విధంగా అందరం సమస్య కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూధార్మిక మండలి సభ్యులు పుణ్యం ఢిల్లీ కుమార్, వాసు యాదవ్, వెంకటేశ్వర్లు, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం..


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుడిపల్లి మేజర్ న్యూస్:**-సంఘం డైరీ రూపకర్త క్షీర విప్లవకర్త, పాడి రైతులకు బాసటగా నిలిచిన మాజీ రెవెన్యూశాఖ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 30 వ వర్ధంతి సందర్భంగా కుప్పం మరియు శాంతిపురం సంఘం డైరీ మేనేజర్ డా. శ్రావణ కృష్ణ పరుచూరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా డైరీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూళిపాళ్ల వీంయ్య చౌ దరి గతంలో ఆంధ్ర రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేస్తారని ముఖ్యంగా ఆయన గుంటూరు ప్రాంతంలోని పాడి రైతులకు ఎంతో బాసటగా నిలబడి క్షీర విప్లవాన్ని చేపట్టి ఎంతోమంది పాడి రైతులకు వీరయ్య చౌదరి దారి చూపించారని ఆయన తెలి పారు. అదేవిధంగా గుంటూరు ప్రాంతంలో పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆ ప్రాంతంలో సంఘం డైరీ నెల కొల్పి పదిమందికి ఉపాధి కల్పించి ఎంతో మంది రై తులకు తమ సొంత కాళ్లపై నిలబడే దారి చూపించారని తెలిపారు. అదేవిధంగా ఆయన వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలన్న ద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినట్లు మేనేజర్ డా.శ్రావణ కృష్ణ పరుచూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ సూపర్వైజర్లు అనిల్, బాలకృష్ణ, లెనిన్, తౌసిఫ్ భాష, సతీష్ ,దన శేఖర్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పొల్యూషన్ బోర్డు
## ఎస్ఈ శ్రీనివాసరావుకి ఘన స్వాగతం


సత్కరిస్తున్న ఎంజీఎం అధినేత

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎస్ఈ ఏపి చైర్మన్, వైస్ ఛాన్సలర్ జే ఎన్టీయూ అనంత ప రం ప్రొఫెసర్ డాక్టర్ . శ్రీనివాసరావు దంపతులు శ్రీకాళహస్తీశ్వర స్వామి ద ర్శనార్థం విచ్చేశారు, వారు శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రా ండ్ కు విచ్చేసిన సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు శేష వస్త్రంతో వారిని సత్కరి ంచారు. వారి సతీమణి శ్రీకాళహస్తి సొంత ఊ రు కావడం, ఈరోజు పెళ్లి రోజు కావడం వలన శ్రీ కాళహస్తి అభివృద్ధి చూసి ఎంతో సంతోష పడ్డా రు.అంతే కా కుండా శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎంజీఎం గ్రూప్ భాగ మవడం ఇంత చిన్న పట్టణంలో ఎంజీఎం హాస్పిటల్ మరియు ఎంజీఎం గ్రాండ్ , ఎంజీఎం విద్యా సంస్థలు ప్రారంభించి శ్రీకాళహస్తి ప్రజలకి మరి యు చుట్టుప క్కల ప్రాంతాల వారికి అన్ని సౌకర్యాలు ఎంజీఎం గ్రూప్ తరఫున కల్పించడం సంతోషకరమని ఈ సంద ర్భంగా తెలియజేశారు.

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్

టీటీడీ పరిపాలన భవనంలో జనవరి 26వ తేదీ శుక్రవారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిపాలన భవనం వెనక వైపున గల పరేడ్ మైదానంలో టీటీడీ కార్యనిర్వ ప ణాధికారి ఎవి.ధర్మారెడ్డి ఉదయం 8.30 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ విద్యా సంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.



## పెన్షనర్ల సంఘం సేవలు ఆదర్శనీయం..

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే పదవి విరమణ అనంతరం అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఆర్ జె యు పి రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి గోపాల్ కొనియాడారు. బుధవారం బాలాజీ కాలనీలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీ నుండి, ఫిబ్రవరి 28వ తేదీ వరకు రేషనల్ సమర్పించాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయడంలో కొంతమంది పదవీ విరమణ పొందిన వారు తమ విలువైన సమయాన్ని వెచ్చించి కలిసునర్ల సంఘం కార్యాలయంలో అందుబాటులో ఉండి వందలాదిమందికి సహాయపడుతుండడం ఎంతో అభినందనీయమన్నారు. పెన్షనర్లసంగా కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు పెన్షనర్ల సభ్యులకు మరియు ఫ్యామిలీ పెన్షన్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేయడంలో బయోమెట్రిక్ ఆప్ ద్వారా ఫేషియల్ ఆప్ ద్వారా ప్రతిరోజు సర్టిఫికెట్ నమోదు చేస్తూ సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్న పెన్షనర్ల సభ్యులకు నగరంలోని పెన్షనర్ల కార్యాలయానికి రాలేకపోయిన వారికి తిరుపతి పెన్షన్ల సంఘం కార్యాలయంలో సంప్రదిస్తే వారి ఇంటికి వెల్లి లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేస్తున్నారని టి గోపాల్ తెలిపారు. పెన్షనర్లకు సేవలు అందిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుపతి నగర అధ్యక్షులు శంకర్ ప్రధాన కార్యదర్శి వెంకటేశం శెట్టి నగర కోశాధికారి సైదాపేట గోవిందస్వామి మునికృష్ణ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ పైడా రవిశంకర్ బాబు అల్లాబక్షు, కృష్ణమూర్తి టీవీ రమణ సురేష్ బాబు లకు రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ గౌరవ అధ్యక్షులు, తిరుపతి పెన్షనర్ల సంఘం జిల్లా సహా అధ్యక్షులు గోపాల్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.



పలువురిని సత్కరిస్తున్న దృశ్యం

### ఎన్నికల విధులకు కమిటీల నియామకం

# వేగవంతం చేయండి

### పోలింగ్ కేంద్రాలలో మరమ్మతులను ఈ నెల 27 లోపల పూర్తి చేయాలి?... జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు కమిషన్ ఆదేశాల మేరకు వివిధ కమిటీల నియామకాలను గురువారం సాయంత్రం లోపల పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పనులు 27వ తేదీ లోపల పూర్తి చేసి అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నుంచి ఆర్ ఓ లు,ఈ ఆర్ ఓ లు,సహాయ ఎన్నికల అధి కారులు,ఎంపీడీఓలతో ఎన్నికల ఏర్పాట్లకు సంబ ంధించి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎం సి సి కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టేట్ సర్వ లైన్స్ కమిటీ, వీడియో సర్వ లైన్స్ కమిటీ, వీడియో వ్యూయింగ్ కమిటీ లను గురువారం సాయంత్రం లోపల ఏర్పాటు చేయాలని అన్నారు. ఎం.సి సి కమిటీ, జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేసేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి మండలంలో, మున్సిపల్ ప్రాంతాలలో ఉండేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా నియామకాలు ఉండాలని ఎంపీడీఓ లు లేదా ఈవోపీఆర్డీలు సభ్యులుగా ఉండాలని మున్సిపల్ ప్రాంతాలలో అసిస్టెంట్ మున్సి పల్ కమిషనర్ లు సభ్యులుగా ఉంటూ పోలీసు లను ఇందులో చేర్చడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో చిత్తూరు అర్బన్ లో రెండు గ్రామీణ లో ఒకటి అదే విధంగా మిగతా మున్సిపల్ ప్రాంతాలలో ఒకటి గ్రామీణ మండలాల్లో ఒకటి చొప్పున ఉండా లని అన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రతి నియోజకవర్గానికి మూడు బృంద లు ఉండాలని ఈ బృందానికి డిపూ టీ తాసిల్దార్ లేదా సీనియర్ ఆర్ఐ, ఏ ఎస్ ఐ, వీడియో గ్రాఫర్ మరియు ఆ ర్మడ్ మెన్ ఉంటారని వారిని ఎంపిక చేయాలని అన్నారు. స్టేట్ సర్వలైన్స్ టీం, ఈ టీం లో మండల మెజిస్ట్రేట్, ముగ్గురు పోలీ సులు ఉండేటట్లు ఒక నియోజకవర్గానికి మూడు బృందా లు గా ఉండాలని అన్నారు.వీడియో సర్వ లైన్స్ టీం, ఒక నియోజకవర్గానికి మూడు బృందాలు ఉం డాలని ఇందులో ఎంపీడీవో కార్యాలయం లోని సూ పరిండెంట్ వీడియో గ్రాఫర్ ఉంటారని తెలిపారు. వివిధ పార్టీల వారి ప్రచారం గురించి వీడియో తీయాల్సి ఉంటుందని అన్నారు. వీరు ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ ఆధ్వర్యంలో పనిచేయాల్సి ఉంటుందని అన్నారు.వీడియో వ్యూవింగ్ టీం, ఈ బృందంలో ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్ లేదా సీనియర్ జూ నియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ లు సభ్య లుగా ఉంటారని ఎక్స్పెండేచర్ అబ్జర్వర్‌తో కలసి పని చేయాల్సి ఉంటుందని అన్నారు. పై నియామకాలకు సంబందించి అతి జాగ్రత్తగా నిర్వహణలో ఎటువంటి అల స త్వం వహించని వారిని ఎంపిక చేయాలని నిర్దేశించిన కమిటీలకు సంబంధించి సంబంధిత అధికారులు వారి ఆరోగ్య పరిస్థితులు ఇబ్బందికరంగా ఉంటే ఆ కింది వారిని రెకమండ్ చేయవచ్చునని అన్నారు. జిల్లాలో 1762 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పలు ప్రాంతాలలో చిన్న చిన్న పనులు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహిస్తున్న పనులను ఈ నెల 27 లోపల పూర్తి చేసి అప్లోడ్ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూట్ లను మరోసారి వెరిఫై చేసుకోవాలని ఏదైనా రూట్ లు మార్చి ఉంటే పరిశీలించుకోవాలని మార్చిన విషయం సెక్టోరియల్ అధికారులకు తెలపాలని అన్నారు. మరోసారి అధికారులు ఈ రూట్ లను పరిశీలించి నివేదికలు ఇవ్వాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, గంగాధర్ నెల్లూరు ఆర్వో భవాని, డీఈవో విజయే ంద్ర రావు, పి ఓ ఎస్ ఎస్ ఏ వెంకటరమణారెడ్డి, డి ఎల్ డి వో రవి కుమార్,స తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న చెబుదాంకు 48 వినతులు.

### ప్రత్యేక అధికారిగా డిఎల్డిఓ వెంకట శేషయ్య

వరదయ్యపాలెం,మేజర్ న్యూస్..జగనన్నకు చెబుదాం కార్యక్రమంను వరదయ్యపాలెం మండలం అభివృద్ధి కార్యాలయం లోని సమావేశ మందిరంనందు నిర్వహిం చారు .సూళ్లూరుపేట డిఎల్డిఓ వెంకటశేషయ్య ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు.స్థానిక ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు,జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ వినతులను జగనన్నకు చెబుదాం ద్వారా నమోదు చేసుకున్నా రు.నమో దుచేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండీ రసీదులు అందజేశారు.రెవిన్యూ23, ఆర్డిఓ 01,హౌసింగ్01,గ్రామీణ నీటి సంఫరా03, పౌర సరఫరా 01,విపత్తుల శాఖ04,విద్యుత్ 01, పంచాయతీ రాజ్ 06,డిఆర్డిఏ 05,సర్వే సెటిల్మెంట్ 02 గా నమోదు అయ్యాయి.గతంలో 1902 ద్వారా జగనన్న చెబుదాం ద్వారా సమస్యలు కొన్ని తెలిపిన కూడా ఇంతవరకు కొన్ని పరిష్కారం కాలేదని,దీనివల్ల ప్రయోజనం పెద్దగా ఉండదని కొందరు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం పంచాయతీ, గోవర్ధపురం నుండి సల్లా దేవ ప్రకాశం కులాధ్రువీకరణ లో దేవాంగ కు బదులుగా దూదేకుల అని సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని దాన్ని సరిచేసి సరైన కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలని కోరారు.ఇందిరానగర్ పంచాయతీ,పద్మావతి పురం నుండి విద్యుత్ స్థంభం ఏర్పాట్లు చేయాలని,వీది దీపాలు ఏర్పాట్లు చేయాలని,సీసీ రోడ్డు కావాలి అని జయంతి కోరారు.కాంబాకం పంచాయతీ అక్షింపాలెం గ్రామం వీధులు శుభ్రం చేయాలని,వీధి దీపాలు,ముళ్ల పొదలు తీయించాలని కృష్ణయ్య,హరి గోపాల్ కోరారు. వితంతువు అయిన తనకు ఇంటి స్థలం కేటాయింపు చేయాలని సావిత్రి కోరారు.వరదయ్యపాలెం నందు నూతనంగా డ్రైనేజీ ఏర్పాటు కొఱకు ఇనప సూర్య కుమార్ ఆధ్వర్యంలో సుమారుగా 70 మంది సంతకాలు ఏర్పాటు చేసిన అర్జీ,ఆధార్,ఫోన్,ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబర్ లతో కూడిన వివరాలు అందించారు .వరదయ్యపాలెం నాగలక్ష్మి డ్వాక్రా గ్రూప్ లు నవనీతమ్మ ఋణమాఫీ నగదు బదిలీ,సుకుమారి కి సంఘమిత్రగా నియమించాలని,గతంలో పని చేసిన 30 నెలకు, ఇంచార్జి గా చేసిన 3 నెలలు కలిపి 33 నెలల జీతం ఇప్పించాలని సుకుమారి తరపున నిర్మలకుమారి కోరారు.వెలుగు సిబ్బంది స్ట్రైక్ లో ఉన్న కారణంగా పాల్గొనలేదు.మీచోంగ్ తుపాను వలన 4 గండిలు పడి సుమారు 100 ఎకరాల పంట నష్టం జరిగిందని, అందుకు గండి పూడ్చాలని,తద్వారా రైతులకు మేలు చేకూరుతుందని అయ్యాకట్టు ప్రసిడెంట్ పరంధామరెడ్డి వినతిపత్రం సమర్పించారు.సంతవేలూరు పెద్దచెరువు కట్ట బలహీన పడింది. కాబట్టి కట్టను,బలంగా ఏర్పాటు చేయాలని,విచారణ జరిపి కట్టను సరి చేయాలని టి లక్ష్మి నారాయణ రెడ్డి వినతిపత్రం సమర్పించారు.సంతవేలూరు గ్రామం లోని దళితులకు ఇంటిస్తలాలు ఇప్పించాలని,నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని, పక్కా ఇళ్ళు కట్టించి ఇవ్వాలి అని సర్పంచ్ నందయ్య,ఎంపీటీసీ పి మణి కోరారు.మారలమడుగు ఆయకట్టు,చెక్ డాం,లాకులు తుఫాను కి దెబ్బతింది.నీటి నిల్వ కోసం మరమ్మత్తులు చేపట్టాలి.ఆయకట్టు రైతులు కోరారు.పొజిషన్ సర్టిఫికెట్ లు కొఱకు,రైస్ కార్డు,పింఛను పాండూరు నుండీ,అపోలో భూ పరిహారం ఇప్పించుటకు రాచెర్ల వాసులు,రెడ్డి ప్రసాద్,డేవిడ్, కోరారు.రాచెర్ల నుండి భూ అక్రమణకు సంబదించిన విషయముపై చర్యలు చేపట్టాలి అని రూబెన్ కోరారు.వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ కె వెంకటయ్య(చిన్న)15 అంశాలపై వినతిపత్రం సమర్పించారు.కడూరు బ్రిడ్జ్ నుండి మండల ప్రభుత్వ కార్యాలయవరకు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ,వరదయ్యపాలెం పంచాయతీ నందు మురికి కాలువల ఏర్పాటు,గోవర్ధనపురం నందు మారేడు కాలువకు,హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి చెన్నై మార్గంను తీర్చి దిద్దుటకు,గోపాలరావు కాలనీ నందు ఇంటి నివాస స్థల పట్టాలు,ఉన్నత పాఠశాలకు గ్రౌండ్ కోసం పోలీస్ క్వార్టర్ స్థలం ను కేటాయించి,ఇందిరానగర్ నందు పోలీస్ క్వార్టర్స్ కొఱకు స్థలం కేటాయింపు,వరదయ్యపాలెం మండలం లోని ప్రభుత్వ, పోరంబోకు భూమిని గుర్తించి,పంచాయతీలకు అప్పగించాలి. అరుదురు,సిఎల్ ఎన్ పల్లి,కడూరు క్రాస్ వద్ద గల కాలువలు ఏరులపై వంతెన నిర్మాణం చేపట్టాలి.వందల ఎకరాలకు భూపరిహారం చెల్లించిన తర్వాతనే పరిశ్రమలకు కేటాయింపు చేయాలి.చెదులపాకంకు చెందిన అటవీ భూమిని రీసర్వే చేసి,భూ పంపిణీ కింద పేదలకు పంపిణీ చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో డీటీ శాంతి,ఆర్ఐ వేణుగోపాల్,ఏ ఎస్ ఐ షణ్ముగం,అనిత,ఇంచార్జి ఈఓపిఆర్డి చిరంజీ వి,పంచాయతీ కార్యదర్శులు,మహిళా పోలీస్లు మాలతి,జ్ఞాన ప్రసూనా,డిఏ యామిని,మునిరత్నం,వైసిపీ నాయకులు,అర్జీదారులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య పద్ధతులతో సంపూర్ణ ఆరోగ్య రక్షణ

### కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ డెగూర్కర్



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఉత్తమ వైద్య పద్ధతులతో సంపూర్ణ ఆరోగ్య రక్షణ కలుగుతుందని యుకెకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఇందు డెగూర్కర్ తెలిపారు. స్విమ్స్ న్యూరో సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణలో నాణ్యత అనే అంశంపై బుధవా రం స్విమ్స్ శ్రీప ద్మా వతి ఆడిటో రియ ంలో అతిథి ఉప న్యా సం కా ర్య క్ర మం నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ము ఖ్య అతిథిగా యూనివర్శిటీ హాస్పి టల్ ఆఫ్ వేల్స్, యుకెకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఇందు డెగూర్కర్ పాల్గొని అతిథి ఉపన్యాసం ఇ చ్చారు. ఆరోగ్య సంరక్షణలో నాణ్యత అనే అంశంపై ఆమె వివ రిస్తూ... ఆరోగ్య సంరక్షణ నాణ్యత అనేది పేషంట్స్ అవసరాల కోసం ప్రత్యేకమైన వైద్య సేవలను అం దించడంన్నారు. పేషంటు ఎటువంటి జాప్యం జరగకుండా, అదే విధంగా మరణాల రేటు తగ్గించడం, వైద్య విధానంలో ఉత్తమ పద్దతులను, క్లినికల్ ప్రాక్టీస్, మెడికల్ ప్రాక్టీస్ అందించి పేషంట్లు ఆరోగ్యాన్ని కాపాడే విధంగా వైద్యులు వైద్యం అందించాల్సిన అవసరం వుంటుందని, పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు వివరించారు. స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ... వైద్యులు రోగుల ఆరోగ్య వివరాలు పొందుపరచడంలో సులభతరం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ విధానాన్ని మెరుగు పరచడానికి, లోపాలను తగ్గించడానికి ఈ ఆరోగ్య సంరక్షణ విధానం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. డా? ఇందు డెగూర్కర్ యు.కె. నుండి వచ్చి తను చేసిన సర్జరీల అనుభవాలను మనతో పంచుకోవడం ఆనందదాయకంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్ట్రార్ డా? అపర్ణ ఆర్ బిట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్. సి.టి. సర్జరీ విభాగాధిపతి డా? వినోద్భాను, కార్డియాలజి సీనియర్ ప్రొ? డా? వనజాక్షమ్మ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సి పల్ డా? మాధవి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాఎఎ నాగరాజు, డాఎఎ ప్రాణబంధు దాస్, డాఎఎ సుచిత్ర, వైద్యులు, వైద్య విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

**విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్**

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలలో పాఠ్యాంశాలు, మౌలిక వసతులతో మెరుగైన విద్యాబోధనను విద్యార్థులకు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అభివృద్ధి వసతులపై ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యాశాఖ అధికారుల బృందం, నగరపాలక సంస్థ కమిషన్ హరితతో కలసి ఎస్వీ జేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధిస్తున్న పాఠ్యాంశాలను క్షుణంగా పరిశీలించి, ఆధునీకరణతో పాటు మౌలిక వసతులు బాగున్నాయని విద్యాశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. హైస్కూల్లోని తరగతి గదులను, డిజిటల్ బోర్డులను పరిశీలించారు. నాడు నేడు ద్వారా అభివృద్ధి పరిచిన తరగతి గదుల నిర్మాణాలను, మరుగుదొడ్ల పనితీరును, అ నోటీస్ బోర్డు ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం, బూట్లు, పుస్తకాలు, బ్యాగులను ఇచ్చే కేటగిరిని ప్రసంశించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ఆర్వో సిస్టమ్ పనితీరును పరిశీలించి, స్వయంగా ఆ నీరు తాగి బాగున్నాయని కితాబ్ ఇచ్చారు. ప్రతిరోజు విద్యార్థులకు రోజుకోక రకం అందిస్తున్న భోజనం వివరాలను బృందం తెలుసుకొని, భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడి వెంకటకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, ఎంఈవో బాలాజీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పదవులను అమ్ముకునే రోజాకు

# మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదు

## - చిత్తూరు టీడీపీ నాయకులు విమర్శ




**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** పదవులను అమ్ముకునే మంత్రి రోజాకు వైసీపీలో మంత్రిగా కొనసాగే అర్హత లేదని చిత్తూరు టీడీపీ నాయకులు అన్నారు. ఈసందర్భంగా బుధవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సొంత పార్టీ నాయకుల దగ్గరే డబ్బులు తీసుకుని పదవులను కట్టబెడుతున్నారన్నారు. స్థానిక నేతలకు పదవులను ఆశగా చూపించి వైసీపీ మంత్రులు డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, మొన్న అమలాపురంలో వాసంశెట్టి సుభాష్ దగ్గర మంత్రి పినెపి విశ్వరూప్ లక్షలు వసూలు చేశారన్నారు. నేడు పుత్తూరు కౌన్సిలర్ భువనేశ్వరి దగ్గర రూ. 40 లక్షలు మంత్రి రోజారెడ్డి తరపున వాళ్ళు కాజేశారని ఆమె బహిరంగంగా చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం రూ.70 లక్షలు అడిగిన మంత్రి రోజా రెడ్డి దళితులను వైసీపీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు.

దళితులకు పదవి కావా లంటే రోజా రెడ్డికి కప్పం కట్టాలా? దళితులకు పదవులు పొందే అర్హత లేదా రోజా రెడ్డి? రా జ్యాంగం ప్రకారం సంక్రమించిన పదవుల్లో దళి తులు ఉండడం వైసీపీ నాయకులు రోజారెడ్డికి ఇష్టం లేదన్నారు. దళిత ద్రోహి జగన్ అనడానికి ఇంతకంటే సాక్ష్యం ఇంకేం కావాలి, దళితుల దగ్గ ర డబ్బులు వసూలు చేసిన రోజా మంత్రి వర్గం లో ఉండే అర్హత లేదని విమర్శించారు. కావున రోజా రెడ్డి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పా లన్నారు. రోజారెడ్డిని తక్షణమే బర్త్ రఫ్ చేయా లని, మంత్రి వర్గం నుంచి రోజా రెడ్డిని జగన్ రెడ్డి తొలగించాలని, పదవులను అడ్డం పెట్టుకుని కార్యకర్తలకు పదవులు అమ్ముకోవడంపై సీఎం జగన్ స్పందించాలన్నారు. దిగజారుడు రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. ఇలాంటి వారికి మళ్ళీ అధికారం ఇస్తే ఎవ్వరిని వదలిపెట్టకుండా దోచుకొంటారని, కావున ప్రజలే వైకాపా దోపిడీ దారులకు తగు గుణపాఠం చెబుతారన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో పులివర్తి నాని , బివిన్ రాజసింహులు, వెంకిటీల సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్,**
**చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి



ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, నియోజకవర్గం ఇంచార్జ్ విజయానంద రెడ్డి

చేయడమే తన లక్ష్యమని ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ విజయానంద రెడ్డి తెలిపారు. బుధవారం నగరం లోని స్థానిక డిఐ రోడ్డు నందు గల బెంగళూరు బేకరి సమీపంలో 40వ డివిజన్ కార్పొరేటర్ గణేష్,, 41వ వార్డ్ కార్పొరేటర్ వెంకట్, 42వ వార్డ్ కార్పొరేటర్ శశి కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 39,40,41,42 వార్డ్ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ తను నియోజకవర్గానికి పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటానని, కులమతాలకు అతీతంగా నియోజకవర్గ ప్రజలందరికి సమాన న్యాయం చేస్తూ సేవలు అందిస్తానని, బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలు తనకు తెలుసునని 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీని నియోజకవర్గంలో గెలిపించి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మేయర్ అముధ, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, వైసిపి నాయకులు దినేష్ రెడ్డి , కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్స్ , నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**: ప్రొఫెసర్ సి వాణి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మహిళలు ఆలోచన ధోరణి మార్పు చేసుకుని అన్ని రంగాలలో ముందడుగు వేస్తూ ఎంచుకున్న రంగాలలో మంచి గుర్తుకు తెచ్చుకుంటూ రాణించాలని ప్రొఫెసర్ సి.వాణి చెప్పారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సి వాణి విచ్చేసి మాట్లాడారు. ఆడపిల్లలు ఆలోచన ధోరణి మార్పు చేసుకోవాలని, అన్ని రంగాలలో ముందడుగు వేయాలని ఎంచుకున్న రంగాలలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. బాలికల కోసం ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.ఉమాదేవి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల చదువుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశింపజేసి బాలికల అక్షరాస్యతను పెంపొందించేలా అనేక కార్యక్రమాలను చేపట్టిందని దేశంలో ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం దిశా యాప్ ని ప్రవేశపెట్టిందని తెలియజేశారు. బాలికల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి రోజాపై భువనేశ్వరి ఆరోపణలు అవాస్తవం

**- టీడీపీ నేతలు, వైసీపీ కోర్టులతో కలిసి మంత్రిపై కుట్ర**
**- ప్రజాసంక్షేమే లక్ష్యంగా పని చేస్తున్న**
**- మంత్రి రోజాని చూసి ఓర్వలేక వ్యతిరేకులు నిందారోపణలు**
**పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి**



**తిరుపతి ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** మున్సిపల్ చైర్మన్ పదవి కోసం మంత్రి ఆర్‌కే రోజా లక్షల రూపాయాలు తీసుకున్నారని కౌన్సిపల్ భువనేశ్వరి చేసిన అరోపణలు అవాస్తవమని, దీనికి తాము ముక్తం కఠంతో ఖండిస్తున్నామని పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా జగనన్న ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షే మం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలు మంత్రి ఆర్‌కే రోజా అని స్పష్టం చేశారు. ఓసీ రిజర్వేషన్ స్థానంలో ఒక దళితుడైన తనను ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా మున్సిపల్ చైర్మన్ చేసిన ఘనత మంత్రి అర్కే రోజాకే దక్కుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలను ప్రజలకు అందిస్తూ వారి అభ్యున్నతికి కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారన్నారు. అంతేకాక కరోనాలో సైతం 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి కాపాడా రన్నారు. ఆర్కే.రోజా ట్రస్ట్ ద్వారా కోటన్నర రూపాయల ఖర్చు చేసి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను పూర్తిగా విస్మరించి హైదరాబాద్లో కూర్చున్న చరిత్ర చంద్రబాబు, లోకేష్లదేనన్నారు, మంత్రిపై ప్రజలకున్న నమ్మకంతో అటు నగరి, ఇటు పుత్తూరులో అత్యధికంగా కౌన్సిలర్ ను గెలిపించుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. మంత్రి పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ కుట్రలతో బురదజల్లేందుకు పాల్పడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ మంత్రి రోజాకు లక్షలు ఇచ్చానని చెబు తున్న భువనేశ్వరి మూడేళ్లుగా ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. తమ ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో సత్య అనే వ్యక్తికి డబ్బులు ఇచ్చి భువనేశ్వరి మంత్రి రోజాకు ఇచ్చానని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఇది కేవలం ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మంత్రి రోజాను రాజకీ యంగా దెబ్బతీసేందుకే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజా నేతగా అదరణ పొందుతున్న మంత్రి రోజాపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని అని హెచ్చరించారు. బాధితుడు వైఎస్ఆర్సీపీ నేత సత్య మాట్లాడుతూ సొంత లావాదేవీలలో భాగంగా భూమి కొనుగోలు నిమిత్తం భువనేశ్వరి వద్ద తాను రూ.29 లక్షలు తీసుకున్న మాట వాస్తవమేనన్నారు. ఇందులో రూ.13 లక్షలు తిరిగి ఇచ్చేశానని, ఇంకా రూ.16 లక్షలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. డబ్బులు సర్దడం ఆలస్యం కావడంతో ఇవ్వలేకపోయాయన్నారు. అయితే ఈవిషయంపై మంత్రి రోజా కుటుంబ సభ్యులను టార్గెట్ చేస్తూ చైర్మన్ పదవి కోసం ఇచ్చానని చెప్పడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు టి.ఏకాంబరం, చిట్టిబాబు, గుణ, మునిరత్నం, జేసీఎస్ కన్వీనర్ కె.ఏకాంబరం, ఈశ్వర్ యాదవ్, చక్రి పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు టీడీపీ ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన నలుగురు కుటుంబాలకు నారా చంద్రబాబు నాయుడు తరపున ఆర్థిక సాయం అందజేశారు. శరవణ, శారదమ్మ, సంజయ్, రాజమ్మలు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను టిడిపి మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్ బుధవారం పరామర్శించి పార్టీ తరపున పదివేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.



## ఆకుల మునిలక్ష్మమ్మ సేవలు మరువలేనివి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం సిడి కండ్రిగ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆకుల ముని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో శుభ స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ సామి , యువజన పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా డైరెక్టర్ వివి వినాయక్ ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు, సినీ రచయిత ఆకుల శివ గారి తల సినీ ప్రముఖులు విచ్చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, రాష్ట్ర మహిళా నాయకరాలు కృపా లక్ష్మి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఆకుల మంగమ్మ గోపి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, సినీ ప్రముఖులు హాజరయ్యారు.

## జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల అరుణ మాతృమూర్తికి నివాళులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం కేపీ అగ్రహారం పంచాయతీ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బీగాల రమేష్ మాతృమూర్తి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, జన పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, రాజేందర్ రెడ్డి వాసు దేవరెడ్డి, నాగేశ్వరరాజు, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్దన్ రాజు, నిధి మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుజిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గపు బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురుకుప్పం మండలం ఉపాధ్యక్షులు మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 30న వాహనాలు వేలం : ఆర్టీవో



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ఆర్టీసీ డిపోలో వాహనాలకు ఈనెల 30వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనదలచిన వారు 5 వేలు రూపాయలు ధరావత్తు రూపంలో నగదు చెల్లించి వేలంలో పాల్గొనొచ్చన్నారు. ఇందులో మంగళం డిపోలోని మూడు మ్యాక్సీ క్యాబ్‌లు, ఐచర్, మహేంద్ర, టాటా గూడ్స్ వాహనాలు ఉన్నాయని, అలాగే శ్రీకాళహస్తి ఆర్టిసి డిపోలో రెండు మహేంద్ర ఆటోలు, బజాజ్ ఆటో మహేంద్ర మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ ఒకటి చొప్పున వాహనాలను వేలంపాట ఉంటాయని తెలిపారు. వాహనాలు వేలంపాటలో ఆసక్తి కలిగిన వారు 30వ తేదీ 11 గంటలకు వేలం జరుగుతుందని, దీనిని వేలం పాట దారులు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## షాపింగ్ కాంప్లెక్స్‌కు హౌసింగ్ బిల్లులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో దుర్గసముద్రం గ్రామ పంచాయతీ, దుర్గసముద్రంలో సచివాలయానికి కూతవేట దూరంలో హౌసింగ్ పేరుతో ఇండ్లు మంజూరీ చేయించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. అంటే ప్రభుత్వం వారు బడుగు బలహీన వర్గాల దారిద్ర రేఖకు దిగువున ఉన్న ప్రజలకు, నిరుపేద కుటుంబాలకు హౌసింగ్ మంజూరు చేస్తుంది.ఐతే దుర్గసముద్రం గ్రామ పంచాయతీ దుర్గసముద్రం బస్టాండ్ లో లావణ్య,జయలలిత పేర్లు పైన వచ్చిన హౌసింగ్ బిల్లులు తీసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము చేపట్టారు.ఈ విషయం పైన దుర్గసముద్రం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను వివరణ అడుగగా ఇంతవరకు బిల్లులు పెట్టలేదని తెలిపారు.

## జాతీయ బాలికల దినోత్సవం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ బాలికలు ఇతరుల ప్రవర్తన పట్ల జాగ్రత్తగా ఉండాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. బాలికలతో చెడు ప్రవర్తన చేసే వారిపై తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. బాల్య వివాహాల అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, బాలికలు పాల్గొన్నారు.

# టీడీపీని ఆదరించండి

**- జయహో బీసీ కార్యక్రమంలో టిడిపి బీసీ నేత సిఆర్ రాజన్ పిలుపు**



జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న సిఆర్ రాజన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** బీసీల పక్షపాతి అయిన తెలుగుదేశం పార్టీని ఆదరించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చిత్తూరు నియోజకవర్గ టిడిపి టికెట్ ఆశిస్తున్న డాక్టర్ సిఆర్ రాజన్ కోరారు ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ' జయహో బీసీ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్



రాజన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీల అభివృద్ధి జరిగిందని, మిగిలిన పార్టీలు బీసీలను ఓటు బ్యాంకు గానే చూసాయని ఆరోపించారు. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు దీన్ని దృష్టిలో ఉంచుకొని బీసీలందరూ ఐక్యంగా ఉంటూ రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్, చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు కాజూరు బాలాజీ, బీసీ నాయకులు షన్ముగం, సీఎం విజయ, వెంకటేష్, ఈశ్వర్ బాబు, ఉదయ్ కుమార్, విజయ్ కుమార్, దేవరాజ్ పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య పద్ధతులతో సంపూర్ణ ఆరోగ్య రక్షణ

**: కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ డెగూర్కర్**



తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఉత్తమ వైద్య పద్ధతులతో సంపూర్ణ ఆరోగ్య రక్షణ కలుగుతుందని యుకెకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఇందు డెగూర్కర్ తెలిపారు. స్విమ్స్ న్యూరో సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణలో నాణ్యత అనే అంశంపై బుధవారం స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో అతిథి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ హాస్పిటల్ ఆఫ్ వేల్స్, యుకెకి చెందిన ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ఇందు డెగూర్కర్ పాల్గొని అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఆరోగ్య సంరక్షణలో నాణ్యత అనే అంశంపై ఆమె వివరిస్తూ... ఆరోగ్య సంరక్షణ నాణ్యత అనేది పేషంట్స్ అవసరాల కోసం ప్రత్యేకమైన వైద్య సేవలను అందించడన్నారు. పేషంటు ఎటువంటి జాప్యం జరగకుండా, అదే విధంగా మరణాల రేటు తగ్గించడం, వైద్య విధానంలో ఉత్తమ పద్ధతులను, క్లినికల్ ప్రాక్టీస్, మెడికల్ ప్రాక్టీస్ అందించి పేషంట్లు ఆరోగ్యాన్ని కాపాడే విధంగా వైద్యులు వైద్యం అందించాల్సిన అవసరం వుంటుందని, పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్య విద్యార్థులకు వివరించారు. స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ... వైద్యులు రోగుల ఆరోగ్య వివరాలు పొందుపరచడంలో సులభతరం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ విధానాన్ని మెరుగుపరచడానికి, లోపాలను తగ్గించడానికి ఈ ఆరోగ్య సంరక్షణ విధానం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. డా ఇందు డెగూర్కర్ యు.కె. నుండి వచ్చి తను చేసిన సర్జరీల అనుభవాలను మనతో పంచుకోవడం ఆనందదాయకంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రిజిస్ట్రార్ డా అపర్ణ ఆర్ బిట్ల, మెడికల్ సూపరింటెండెంట్ డా రామ్. సి.టి. సర్జరీ విభాగాధిపతి డా వినోద్భాను, కార్డియాలజి సీనియర్ ప్రొ డా వనజాక్షమ్మ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి ప్రిన్సిపల్ డా మాధవి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాఎం నాగరాజు, డా ప్రాణబంధు దాస్, డా సుచిత్ర, వైద్యులు, వైద్య విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపు



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి గడప గడపలో ఆత్మీయ పలకరింపు లభించింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనులను తెలుసుకునేందుకు వచ్చిన ఆమెకు స్థానిక ప్రజలు సాదర హారతి పట్టి స్వాగతం పలికారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలో రెండవ రోజైన బుధవారం చెవిరెడ్డి లక్ష్మీ పర్యటించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా స్థానిక ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయోవృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున తమకు అంతా మంచే జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పలువురు మహిళలు తమ మనసులో మాటను బహిర్గతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** బాలికలు కళ సహకారం కావాలంటే ఎంచుకున్న రంగంలో రాణిస్తూ గుర్తింపు తెచ్చుకోవాలని మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి ఎన్ జయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం ఎస్వి క్యాంపస్ హైస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి ఎన్ జయలక్ష్మి పాల్గొని బాలల హక్కులు చట్టాల ప్రాముఖ్యత గురించి



విద్యార్థులకు తెలియజేశారు. నేటి సమాజములో స్త్రీలు, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరిస్తూ పిల్లలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. దిశా ఎస్. ఐ శివాజీ మాట్లాడుతూ యుక్త వయసులోని పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, సమాజములోని సమకాలీన అంశముల పట్ల అవగాహనా కలిగి కలిగి ఉండాలని, దిశా యాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ యాప్ ను తల్లి తండ్రుల ఫోన్ లలో ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి వి.శివ శంకర్ మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న విషయాలను బాలికలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ముఖ్యంగా 18 ఏళ్ల లోపు పిల్లలకు ఎటువంటి చట్టాలు ఉన్నాయి... పార్టీ ఉద్దేశాలు ప్రాముఖ్యత పిల్లలకు తెలియజేశారు. పిల్లలకు సంబంధిచి ఎటువంటి ఇబ్బందులు ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ టీచర్స్, మిషన్ వాత్సల్య సిబ్బంది కల్పన, దేవయాని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు శిక్షణ



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యా మండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా బుధవారం మహిళా వర్సిటీలోని ధృతి సమావేశ మందిరంలో నూతన విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమ చంద్రా రెడ్డి, ఉపకులపతి ఆచార్య డి భారతి ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రసంగించారు. ఉన్నత విద్యా మండలి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ యూనిసెఫ్ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రస్థాయిలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో పాల్గొని సమాజంతో మమేకమై సామాజిక సేవ చేయాలని, ఇందులో భాగంగా విద్యార్థులు రెండు నెలల పాటు ఊరిలో ఉన్న ప్రైమరీ స్కూల్ కు వెళ్లి 10 నుండి 15 మంది పిల్లలను గుర్తించి వారికి నుంచి నేర్పించి ప్రోత్సహించామన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి ముఖ్య కారణం సర్వేలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల లర్నింగ్ లెవెల్స్ చాలా తక్కువగా ఉండడం వల్ల ఐదు ఆరు తరగతుల విద్యార్థు లకు రాయడం రాకపోవడం భవిష్యత్తులో దీని పరిణామాలు తీవ్రంగా ఉంటుందని, దాని కొరకు పరిష్కారం దిశగా ఈ ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులు ఎల్ ఐ పి ప్రోగ్రాం ను వారి వారి స్వగ్రామాలలో పూర్తి చేయడానికి అవసరమైన శిక్షణని బిసిడిఈ కన్సల్టెంట్స్ సిమ్రాన్ అండ్ తనుశ్రీ అందించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు హేమచంద్ర రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారు. విద్యార్థులు వారి పౌరులుగా వారి మౌలిక భాధ్యతలను నిర్వహించడానికి కావలసిన సలహాలు సూచనలు అందచేశారు. ప్రాజెక్టు రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవకుమార్–సెక్రటరీ సీఈఓ బిసిడిఈ, ప్రొఫెసర్ జె.కాత్యాయని బి సి డి ఈ డైరెక్టర్, ప్రొఫెసర్ కిషోరి, డాక్టర్ ఎన్ శ్రీరజని, బి.విజయభాస్కర్, జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష, యూనిసెఫ్ అధికారులు శేషగిరి మధుసూదన్, వి.స్వాతి దేవ్, కల్పనా నోడల్ ఆఫీసర్, రమా డైరెక్టర్ శిక్షణ ఫౌండేషన్, అప్పారావు ఆపరేషన్ మేనేజర్ శిక్షణ ఫౌండేషన్, బిసి డి ఇ.. సీఎస్పీ కోఆర్డినేటర్స్ భాస్కర్ రెడ్డి, సుశీల, కీర్తన, నీలిమ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులకు నిధులు వెచ్చింపు -ఎంపీడీవో



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని 41 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడానికి ఆరు లక్షల రూపాయల విలువతో పనులు ప్రారంభించినట్లు ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, తహసిల్దారు లక్ష్మీనారాయణ లు బుధవారం తెలిపారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వికలాంగుల ర్యాంపులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పనకు పనులు జరుగుతున్నట్లు వారు తెలిపారు. పనులను జనవరి 25 లోపు పూర్తిచేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ మురళి, మండల విద్యాధికారులు మహేశ్వరరావు, దామోదరం, సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉచిత అన్నదాన ప్రసాదానికి రూ. 50వేలు విరాళం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న అన్నదాన ప్రసాదానికి రూ. 50వేలు విరాళంగా అందించారు. బుధవారం చైర్మన్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరుకు చెందిన నారాయణరెడ్డి కళావతి దంపతులు నగదును ఈవో చంద్రమౌళికి అందించారు. దాతలకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర విభాగం డాక్టర్ కె.రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన బుధవారం టీటీడీ బధిరల పాఠశాలలో విద్యార్థినులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా టీటీడీ బదురుల పాఠశాల, కాలేజ్ ప్రిన్సిపల్ రమణ మూర్తి వ్యవహరించారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ఈ విద్య అందరికీ అవసరమని అందున మహిళా విద్యార్థులకు మరింత ఉపయోగకరమైనది దీనిని సద్వినియోగపరచుకొమని వ్యాఖ్యానించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకుడిగా వ్యవహరిస్తున్న ధనుంజయులు మాట్లాడుతూ ఆడపిల్లలు స్వీయ రక్షణకే కాకుండా భవిష్యత్తులో వారు ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందే అవకాశం కూడా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో బధిర విద్యార్థినులకు 58 మంది, ఉమెన్స్ స్టడీ సెంటర్ రీసర్చ్ అసిస్టెంట్స్ అయినా ఇంద్రాణి, ప్రీతి టీటీడీ అధ్యాపకులైన రామ కృష్ణ, అరుణ పార్వతి పాల్గొన్నారు.



# భువనేశ్వరికి అండగా ఉంటాం...

**- మంత్రి రోజాను భర్తరఫ్ చేయాలి**
**- టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్**



**తిరుపతి, మేజర్ న్యూస్:** దళితులను పదవి పేరుతో మోసం చేసి డబ్బులు కాజేసిన మంత్రి రోజాను భర్తరఫ్ చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు పగడ్బందీగా అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. చైర్మన్ పదవి ఆశ చూపి పుత్తూరు మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి నుండి లక్షల రూపాయలు దోచుకోవడం దారుణం అన్నారు. టూరిజం శాఖ మంత్రిగా రోజా జిల్లాకు ఏ ప్రాజెక్టు తీసుకువచ్చారో చెప్పాలన్నారు. తన అనుచరులను అడ్డుపెట్టుకుని ఇసుక దంద, భూ దందాలు చేస్తూ కోట్లు వెనకేశారని ఆరోపించారు. పేదలను, దళితులను ఉద్ధరిస్తున్నామని చెప్పి ఇలా పదవుల కోసం లక్షల రూపాయలు దండుకోవడమేనా ఉద్ధరించడం అంటే అని ప్రశ్నించారు. వనమాల పేట నుండి పాదిరేడు అరణ్యం దాకా అవినీతి సామ్రాజ్యాన్ని రోజా విస్తరించారన్నారు. భువనేశ్వరికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామన్నారు. మంగళంలో జరిగిన ఘటనపై పోలీసులు సుమోటోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయం వెంకటరత్నం, దండు విజయ్, పెంచలయ్య, జయప్రకాష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపు

**-చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామన్న స్థానికులు**
**-గాంధీపురంలో రెండవ రోజు చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన**



చంద్రగిరి, మేజర్ న్యూస్: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీకి గడప గడపలో ఆత్మీయ పలకరింపు లభించింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనులను తెలుసుకునేందుకు వచ్చిన ఆమెకు స్థానిక ప్రజలు సాదర హారతి పట్టి స్వాగతం పలికారు. తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలో రెండవ రోజైన బుధవారం చెవిరెడ్డి లక్ష్మీ పర్యటించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా స్థానిక ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ నేతలు ఆర్థిక సహాయం అందజేత



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో నివాసం ఉండు రంగస్వామి గోవిందస్వామి అన్నదమ్ములు ఇద్దరు ఒకరి మరణ వార్త వినీ మరొకరు మరణించారు.వారి కు టుంబాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఓదారించి వారి మట్టి ఖర్చులకు గాను 10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చంద్రబాబు తరపున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం సమన్వాయ కమిటీ సభ్యులు కే. కన్నన్, మైనార్టీ నాయకులు అన్సర్ బాష,బూత్ ఇన్చార్జిలు ఉదయ్ కుమార్, మణి, కృష్ణ, మురళి, రాహుల్ కుమార్, భరత్, తిరుమగల్, యూనిట్ ఇంచార్జ్ అప్పు ముకేశ్, పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న మాజీ చైర్మన్



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పలు దేవాలయాలను బోయకొండ మాజీ చైర్మన్ పురాతన దేవాలయాల పునర్నిర్మాణ దాత ఎస్.కె వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రతీదేవి రమణారెడ్డిలు సందర్శించారు తొలుత స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయం షిరిడి సాయిబాబా గ్రామ దేవత చౌడేశ్వరి దేవి ఆలయాల తోపాటు కమలా ఆంజనేయస్వామి శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయాలను సందర్శించి విశేష పూజలు నిర్వహించారు ఆయా ఆలయాల్లో అర్చకులు వేద పండితులు ఎస్‌కేఆర్ దంపతులకు స్వాగతం పలికి దర్శన భాగ్యం అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు నాగిరెడ్డిపల్లి కుమార్ రెడ్డి అనిల్ ఆసిఫ్ జగదీష్ సుబ్రమణ్యం ఎస్‌కేఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

**కల్లూరు మేజర్ న్యూస్:** పులిచెర్ల మండలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారము పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. అధికారులు తమ శాఖలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో వివరించారు. గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శేషగిరిరావు, ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోకాటి సుబ్బయ్య

**కల్లూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కాపు సంక్షేమ సేన ప్రధాన కార్యదర్శిగా మోకాటి సుబ్బయ్యను నియమిస్తూ అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రెడ్డి రాణి మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. బలిజల సంక్షేమం కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోకాటి సుబ్బయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయటం పట్ల పలువురు బలిజ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షులు హరి రామ జోగయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రెడ్డి రాణి లకు ప్రధాన కార్యదర్శి మోకాటి సుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారము పీలేరులో జనసేన పార్టీ నాయకులు, బలిజ నాయకులు మోకాటి సుబ్బయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలిజలు రాజ్యాధికార దిశగా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. బలిజ కులస్థులకు ఎలాంటి సమస్య వచ్చిన అందరిని కలుపుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు కామిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా నియామకం కాబడిన మోకాటి సుబ్బయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, నరేష్, ప్రసాద్, మల్లికార్జున, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో ఘనంగా బాలికల దినోత్సవం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వయోజన విద్యా విభాగం, ఆర్థిక శాస్త్ర విభాగం, ఉమెన్ స్టడీస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం ఆర్థిక శాస్త్ర విభాగం సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్వీయు ఆర్ట్స్ కళాశాల ఉపాధ్యక్షులు ఆచార్య శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు, సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సుధారాణి, ఆర్థిక శాస్త్రం విభాగాధిపతి ఆచార్య ఆర్.సునీత హాజరై మాట్లాడారు. బాలికల సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాయని పేర్కొన్నారు. బాలికల అభ్యున్నతి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమాన్ని ద్వారా ప్రజలందరిలో బాలికల ప్రాముఖ్యతను విస్తరింపజేశారు. ప్రతి ఇంటిలో ఒక చదువుకున్న స్త్రీలు, మహిళలు ఉంటే ఆ కుటుంబంలో పిల్లలు ఉన్నతంగా చదువులో రాణించేందుకు మంచి అవకాశాలుంటాయన్నారు. బాలికలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబంలో సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. బాలికల చదువు చాలా ముఖ్యమని, చదువుతోపాటు విద్యార్థులు సంస్కారం కూడా నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యవతి, అకాడమిక్ కన్సల్టెంట్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కి స్వాగతం పలికిన తిరుపతి కలెక్టర్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నిర్వహించే ఇండియా టు డే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమా నాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈయనకు ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి కె. నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టూరిజం, సాంస్కృతిక, యువజన క్రీడల శాఖ మంత్రి ఆర్కె రోజా,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ విజయనంద రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, తిరుపతి, చిత్తూరు ఎస్పీ లు పరమేశ్వర రెడ్డి, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు స్వాగత వీడ్కోలు





**తిరుపతి కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఘన స్వాగతం పలికారు. తిరుపతిలో జరుగుతున్న ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు బుధవారం సీఎం జగన్ రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక సంస్థ కమిషన్ హరిత పుష్పగుచ్ఛలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి సమ్మెట్లో పాల్గొని తిరిగి ప్రయాణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వీడ్కోలు పలికారు.

# ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన తుడా చైర్మన్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తుడా చైర్మెన్, వైఎస్ఆర్సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుపతి వేదికగా జరిగిన ఇండియా టు డే ఎడ్యుకేషన్ సమ్మిట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తిరుగు ప్రయాణ క్రమంలో సీఎం జగన్మోహన్ రెడ్డికి మోహిత్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు.

# తిరుపతిలో టిడిపి, జనసేన నాయకుల హౌస్ అరెస్ట్



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో తిరుపతిలో నివాసముంటున్న పలువురు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులను బుధవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సాయంత్రం వరకు ఆయా పార్టీల నేతలు వీళ్ళకే పరిమితమయ్యేలా పోలీస్ సిబ్బందిని కాపలాగా ఉంచారు అనంతరం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన పూర్తి అయిన వెంటనే నాయకులను హౌస్ అరెస్టుల నుండి విముక్తి కలిగించారు. హౌస్ అరెస్టు చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్‌తో పాటు మరి కొంతమంది నేతలు ఉన్నారు.







# జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయ వంతం

## - జిల్లా ప్రత్యేక అధికారి, పరిశీలకులు సచింద్ర కుమార్ పట్నాయక్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ సంకల్ప యాత్రను జిల్లాలో ఇప్పటివరకు 646 గ్రామ పంచాయతీల్లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమన్వయంతో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ ప్రత్యేక అధికారి పరిశీలకులు సచింద్ర కుమార్ పట్నాయక్ తో కలసి కలిసి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 2023 నవంబర్ 25న ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించడం జరిగిం దని, ఇప్పటివరకు 646 గ్రామ పంచాయ తీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి సంక్షే మ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, ఇంకా మిగిలిన 51 గ్రామ పంచాయతీలో ఈనెల 30 లోపు సంకల్ప యాత్రను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సంకల్ప యాత్ర ను జిల్లా లో విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగంతో పాటు జెడ్పి సిఈఓ సంబంధిత జిల్లా శాఖల జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని విజయ వంతంగా నిర్వహించడం జరిగిందన న్నారు. జిల్లాలో ఆయుష్మాన్ భారత్‌కు సంబంధించి 4,75,170 కార్డులకు ఈ కేవైసి పూర్తి చేశారని, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 17,16,898 యూనిట్స్ పూర్తి చేశారని, అంత్యోదయ యోజన కింద నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ ద్వారా 878 మందికి ఉపాధి కల్పించారని, పీఎం ఆవాస్ యోజన కింద జిల్లాకు మంజూరైన 73,584 గృహాలకుగాను 45,256 గృహాలు పూర్తి చేశారని, పీఎం ఉజ్వల యోజన కింద 9,847 కనెక్షన్స్ ఇచ్చారని, పీఎం కిసాన్ సమాన్ కింద 2,29,850 మంది రైతులు రూ.537.92 కోట్లు లబ్ధి చేకూరిందనన్నారు. పీఎం పోషణ అభియాన్‌లో భాగంగా 2, 420 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 7 నెలల నుండి మూడు సంవత్సరాల వయసు గల 57,184 మంది పిల్లలకు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వయసుగల 28,192 మంది పిల్లలకు, 1139 మంది గర్భిణులకు, 10,964 మంది బాలింతలకు లబ్ధి చేకూరుతున్నదని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారి పరిశీలకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత భారత సంకల్ప యాత్రను చేపట్టడం జరిగిందని,ఈ సంకల్ప యాత్ర ను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్‌ను జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ఈ కార్యక్రమ నోడల్ అధికారి ప్రభాకర్ రెడ్డి,డి ఆర్ డి ఏ,హౌసింగ్, డ్వామా పిడిలు తులసి, పద్మనాభం, గంగా భవానీ,సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మీ, డిపిఓ లక్ష్మీ, డిఎస్ఓ శంకరన్, డిఎల్‌డిఓ రవి కుమార్, జిఎం డిఐసి చంద్రశేఖర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ,డి ఈ ఓ విజయేంద్ర రావ్ ,డి ఎం అండ్‌హెచ్ఓ డా. ప్రభావతీ దేవి, ఆరోగ్య శ్రీ కొ ఆర్డినేటర్ డా. సుధర్శన్, ఐసిడిఎస్ పిడి నాగ శైలజా, డిపిఆర్సి కోఆర్డినేటర్ షణ్ముగం, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు

## - జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్‌తో కలసి జర్నలిస్ట్ ల ఇంటి పట్టాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాకు అందిన సిఐపి ఆర్ వెరిఫికేషన్ జాబితా మేరకు 311 మంది జర్నలిస్టులు కలరని, తదుపరి రెవెన్యూ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇది వరకే జర్నలిస్ట్ లు కోరిన ప్రాంతాలలో ఇంటి పట్టాల మంజూరుకు అవసరమైన భూమిని గుర్తించే విషయంలో చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం, వి.కోట, చౌడేపల్లి, పుంగనూరు సంబంధిత రెవెన్యూ అధికారులతో హౌసింగ్ కమిటీ లోని మీడియా సభ్యులు సమన్వయం చేసుకుని ఎఫ్ ఎం బి లు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమిటీ సమావేశానికి



**24సీటీఆర్43 జర్నలిస్టుల ఇంటి స్థలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్**

జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి గౌష్ బాషా, చిత్తూరు రెవెన్యూ డివిజినల్ అధికారి చిన్నయ్య, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ సహదేవ, ఎన్ టివి రిపోర్టర్ అక్రం, టివి 9 రిపోర్టర్ జయరాజ్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ అశోక్ కుమార్, డిఐపిఆర్ఓ బి.పద్మజ లతో చిత్తూరు, గుడిపాల తహశీల్దార్లు మురళిమోహన్, బాబు రాజేంద్ర ప్రసాద్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి., బీజేపీ ఏపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారా యణ, మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, తెలంగాణ తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డిచ గోవా రవాణా మంత్రి మావిన్ గొడి న్హోలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానం తరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా హృదయంలో నిలిచిన వ్యక్తని కొనియాడారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి సారథ్యం వహించడం రాజశేఖర్ రెడ్డి వచ్చినట్లే బావిస్తున్నామన్నారు. ఆయనలోని అన్ని లక్షణాలు వైఎస్ షర్మిలలోను కనిపిస్తున్నాయని తెలిపారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఏపీలో నాయకులంతా వైఎస్ షర్మిలకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు.





# సంస్కృత వర్సిటీలో యువటూరిజం క్లబ్ ప్రారంభం



## కస్తూరిబా గురుకుల పాఠశాలకు లాప్ టాప్ వితరణ

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** కస్తూరిబా గురుకుల పాఠశాలకు రొంపిచెర్ల మండల ఎన్ఆర్ఐ దేవులపల్లి వెంకటరమణ రెడ్డి లాప్ టాప్ ను అందజేశారు. వారి తల్లిదండ్రులు స్వర్గీయ దేవులపల్లి చెంగల్ రెడ్డి, దేవులపల్లి రాజమ్మ జ్ఞాపకార్థం లాప్ టాప్ ను పాఠశాలకు బహూకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలకు సౌకర్యార్థకంగా లాప్ టాప్ ఉంటుందన్నారు. అలాగే వచ్చే ఏడాది నుండి కస్తూరిబా గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే , వారిలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే రోసా కార్యదర్శి కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు విద్య పరంగా అభివృద్ధి చేసేందుకు దాత దేవులపల్లి వెంకటరమణారెడ్డి ముందున్నారని అన్నారు. రోసా ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను, ప్రతి ఏడాది అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి చంద్రమోహన్ రెడ్డి, బర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వి.సుధాకర్ రెడ్డి, ప్రత్యేక అధికారిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పెద్దపంజాణి బాలికల జట్టు

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గస్థాయి కబడ్డీ బాలికల విభాగంలో జరిగిన పోటీలలో జిల్లాస్థాయికి పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన జట్టు ఎంపికైనట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం పలమనేరు జూనియర్ కళాశాల వేదికగా జరిగిన నియోజకవర్గం పోటీలలో వీకోట, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి జట్లు పాల్గొనగా పెద్దపంజాణి జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. బైరెడ్డిపల్లి మండలం ద్వితీయ స్థానంలోనూ వికోట మండలం తృతీయ స్థానంలోనూ నిలిచాయన్నారు. బాలుర కబడ్డీ విభాగంలో పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, వికోట, పెద్దపంజాణి మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా పలమనేరు మండలం మండిపేట కోటూరు జట్టు ప్రథమస్థానంలోనూ, గంగవరం మండలం ద్వితీయ స్థానంలోనూ బైరెడ్డిపల్లి మండలం తృతీయ స్థానంలోనూ గెలుపొందినట్లు తెలిపారు. త్వరలోనే గెలుపొందిన జట్లకు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో నాయకులు విశ్వనాథరెడ్డి, నాయుడు, రమేష్ బాబు, ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఈవోపీఆర్డి శారదాదేవి, పంచాయతీ కార్యదర్శులు మహేష్, హరిబాబు, జఫ్రుల్లా, రెడ్డిప్రకాష్, రెడ్డి, పీడీలు సురేష్, అజయ్, శశిప్రకాష్, అన్నదొరై, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీ ఆవిష్కరణ

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఎస్టీయూ రొంపిచెర్ల మండల శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్లను, డైరీను బాలికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి-2 శ్రీనివాసులు, బాలుర, బాలికల, ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథరెడ్డి, లక్ష్మీదేవి, ప్రకాష్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ సంఘం ఎల్లప్పుడూ అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. ఎస్టీయూ బలోపేతానికి ప్రతిఒక్కరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకనాథరెడ్డి, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు పోతిరెడ్డి రమణారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి షానవాజ్, జిల్లా కౌన్సిలర్లు యల్లప్ప, రవిశేఖర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, మండల బాధ్యులు మహమ్మద్ ఆలీ, ఇర్ఫాన్ రమేష్, రామకృష్ణ, మునిరత్నం, సదాశివ రెడ్డి, అక్బర్, మాంచాల ప్రభావతి, ఎస్టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బుధవారం యువ టూరిజం క్లబ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ భారతి, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, తిరుపతి హబ్ రీజనల్ డైరెక్టర్ డా.ఆర్.రమణ ప్రసాద్ విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ప్రొఫెసర్ డి భారతి మాట్లాడుతూ పర్యాటకం ద్వారా మనకు ఎంతో విశేష జ్ఞానం వస్తుందని, ప్రత్యేకించి యువత భారతదేశంలో ఉన్న అనేక వారసత్వ స్థలాలు, ప్రదేశాలు ఏవైతే ఉన్నాయో వాటి గొప్పతనాన్ని తెలుసుకొని ముందుకు సాగాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్యార్థులందరూ టూరిజం క్లబ్ ద్వారా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ రీజనల్ డైరెక్టర్ డా.ఆర్. రమణ ప్రసాద్ మాట్లాడుతూ టూరిజం అనేటువంటిది విద్యార్థులకు విశేష జ్ఞానాన్ని తెలియజేస్తుందని వివరించారు. ఎప్పుడైతే విద్యార్థులు విభిన్న ప్రదేశాలను సందర్శిస్తారో, అప్పుడు ఆ ప్రదేశాల్లో ఉన్నటువంటి ప్రాచీన విశిష్టమైన కట్టడాలను, అక్కడ ఉన్నటువంటి సంపదను, అక్కడ ఉన్నటువంటి పర్యావరణాన్ని పరిశీలించినప్పుడు వారు దేశ సమగ్రస్థితిని అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ టూరిజం క్లబ్ ద్వారా యువకులకు ఇటువంటి విషయాలపైన అవగాహన కల్పిస్తు, ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన విశ్వవిద్యాలయం అధికారులను ఆయన అభినందించారు. తర్వాత వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలో యువ టూరిజం క్లబ్‌ను ప్రారంభించామని, విద్యార్థులను వివిధ ప్రదేశాలకు టూరిజం క్లబ్ ద్వారా పంపించి, అక్కడ ఉన్నటువంటి విశేషాలను పరిశీలించి, తద్వారా ప్రాచీన సాంస్కృతిక, సాంప్రదాయ జ్ఞానాన్ని సంరక్షించడానికి ఎంతో కృషి చేస్తుందని వివరించారు. అనంతరం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ ఆగమ శాస్త్రంలో స్థలాలు, స్థలాల మాహాత్యం పైన ఎంతో చక్కగా వర్ణించారని, టూరిజం ద్వారా విశిష్టమైనటువంటి వారసత్వ ప్రదేశాలను పరిశీలించి, దాంట్లో ఉన్నటువంటి జ్ఞానాన్ని తెలుసుకోవచ్చు అని వివరించారు. అనంతరం రిజిస్ట్రార్ ఇన్చార్జ్ ప్రొ.ఆర్.రమణ ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆదేశాల ద్వారా టూరిజం క్లబ్ ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో భారత దేశ సాంస్కృతిక మహత్వాన్ని తెలియజేయడం వీలవుతుందని వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం టూరిజం అడ్వైజర్ రీసెర్చ్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ కె.సూర్యనారాయణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తరపున విద్యార్థులకు ఇదొక చక్కటి అవకాశంగా వర్ణించారు. ఈ కార్యక్రమం అంతటికి సంయోజకులుగా డా.రాజేష్ మీనా వ్యవహరించారు. అడిషనల్ కోఆర్డినేటర్స్ గా డా.ఎ. చారుకేష్, డా.శేఖర్ రెడ్డి, డా.తపన్ కుమార్ గడై, శ్రీరాహుల్ కుమార్ శర్మ, డా.బుల్టి దాస్‌లను నియమించారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయం విభిన్న విభాగాల ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆవులకు, దూడలకు ఉచిత వైద్య పరీక్షలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలోని బండకింద పల్లి గ్రామపంచాయతీ, మట్లోల్లపల్లి వద్ద వాటర్ షెడ్ ఆధ్వర్యంలో ఆవులకు, దూడలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, వైద్య పరీక్షలు చేసినట్లు మండల ప్రభుత్వ పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. వాటర్ షెడ్ ఆధ్వర్యంలో మూగజీవాలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆవులలో, దూడలలో పిడుదుల నివారణ, మందుల పిచికారి, మందులు త్రాపడం, పశువులకు గర్భకోశ నివారణ వ్యాధి పరీక్షలు చేయడం, అలాగే ఆవులకు, దూడలకు వ్యాపించే అంటు వ్యాధులను గురించి, వాటి నివారణ చర్యల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండకింద పల్లి చైర్మన్ హరిక్రిష్ణా రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, సర్పంచ్ ఎస్.అన్సర్ బాషా, ఆర్బీకే చైర్మన్ హరినాథ రెడ్డి, వాటర్ షెడ్ ప్రాజెక్ట్ అధికారిని తేజస్విని, టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్, పశువైద్య సిబ్బంది పునీత్ కుమార్, ఎస్.ఆర్.సంపత్ శాస్త్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మెడికల్ ఉద్యోగుల నిరసన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పాటు చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృత చేస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వైద్య ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి అంటూ రెండు రోజుల నల్ల బ్యాడ్జి నిరసన, కార్యక్రమం ను ఎస్ వి వైద్య కళాశాల ఆవరణములో రుయా హాస్పిటల్, ఈఎస్ఐ ఆసుపత్రిలో ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు, తిరుపతి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి కేసీ సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు వీర కిరణ్, కోశాధికారి బాల సుబ్రమణ్యం, ఏపీ ఎన్జీవోస్ కోశాధికారి శ్రీనివాసులు, గిరి కుమార్, చంద్ర శేఖర్, భక్తవత్సలం, రాజరాజేశ్వరి, ఆస్థాన బేగం, భువనేశ్వర్ రాజు, లోకేష్, మురళి, శరవణ, కిరణ్, రుయా హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, సురేంద్ర, పవన్, భువనేశ్వరి, రోజా, సుశీల, వసుంధర, మురళి, తిరుపతి ఈఎస్ఐ వైద్యశాల విజయమ్మ,, రామాంజనేయులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల హామీలకు జీవో ఎక్కడ?

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

**తిరుపతి, మేజర్ న్యూస్ :** జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి అంగన్వాడీలు రోజుల తరబడి నిరసన చేసి చివర వరకు ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో తిరిగి విధుల్లోకి చేరారని, అంగన్వాడీలకు ఇచ్చిన హామీలకు ప్రభుత్వం జీవో ఎందుకు విడుదల చేయలేదని టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ ప్రశ్నించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల 11 డిమాండ్లలో 10 డిమాండ్లను పరిష్కరిస్తామని మాట చెబితే సరిపోతుందా అన్నారు. ముఖ్యమంత్రి జగన్ నా అక్క చెల్లెమ్మలకు అంటూనే మహిళలను మోసం చేశారన్నారు. 45 ఏళ్లకే పెన్షన్ అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి చేయూత పథకం అంటూ దగా చేయడం మోసం కాదా అన్నారు. టిడిపి జనసేన పొత్తును ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శాలివాహన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్, టిడిపీ నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, డాక్టర్ స్వప్నప్రియ, జాహ్నవి, అనిత, యశోద పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి



చౌడేపల్లి మేజర్ న్యూస్: మండలంలోని చిట్రెడ్డి పల్లికి చెందిన సీతన్న (65) తన సొంత పనుల నిమిత్తం శెట్టిపేట కు వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గ మద్యంలో నాగరాళ్ళ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. స్థానికులు ఆసు పత్రికి తీసుకొనివెళ్ళగా అప్పటికే మృతిచెందాడు.

# బాలికలను బలోపేతం చేద్దాం

## ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష,



తొట్టంబేడు మేజర్‌న్యూస్ : జాతీయ బాలికాదినోత్సవం పురస్కరించుకొని ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో తొట్ట%శీ%బేడు మండలం బసవయ్యపాళెం మండలపరిషత్ ప్రాధమిక పాఠశాలలో బాలికల మధ్య కేక్ కట్ చేసి, చాక్లెట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు, బాలుర బాలికలకు పలకలు పెన్సళ్ళు పెన్నులు బహుకరించారుఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు .సుమలత, మోబిన్, రేవతి, చైతన్య తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ ఒకప్పుడు ఆడపిల్ల పుడితే మహలక్ష్మి పుట్టిందని ఆనం దించే వారు. కాని నేడు ఆడపిల్ల అనగానే మనసులో ఏదో తెలియని బాధ .ఆ క్షణమే అయ్యో ఆడపిల్ల పుట్టిందా అనే నిట్టూర్పు.. ఆధునిక కాలంలో ఆడపిల్ల పుట్టకము ందు నుండే వివక్ష . పుట్టాక అడుగడుగునా ఆంక్షలు ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్' పేరుతో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించింది. అందులో భాగం గానే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 2008 నుండి భారత జా తీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. నేటి మన సమాజంలో తల్లి కడుపులో పెరుగుతున్నది ఆడపిల్ల అ ని తెలిస్తేనే ఆ ఆడశిశువును అంత మొందిస్తున్నారు. ఆ అంతరాన్ని దాటి కళ్ళు తెరిచి భూమ్మీదకి వచ్చినా ఆ అమ్మాయి అడుగడుగునా వివక్షకు గురి అవుతుంది. నేడు ఆడపిల్లల భ్రూణహత్యలు అంతకంతకూ పెరుగు తూనే ఉన్నాయి. ఫలితంగా తాజా జనగణన లెక్కల్లోనూ స్త్రీ, పురుష నిష్పత్తిలో అనూహ్యమైన తేడా కనిపిస్తోంది. ప్రతి వెయ్యిమంది పురుషులకు 930మంది మాత్రమే మహిళలున్నట్లు తేలింది, చదువులోనూ ఆడపిల్లలకు అందించే విద్యావకాశాలు కూడా దయనీయంగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ భారతంలో ఆడపిల్లల చదువులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. తల్లి తండ్రులు తమ మగపిల్లల చదువుపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఆడపిల్లల పట్ల చూపడంలేదనేది అక్షర సత్యం. ఒక వేళ ఆడపిల్లను మగపిల్లలతో కలసి పాఠశాలల్లో చేర్పించినా, కుటుంబ ఆర్థిక అవసరాల కోసమో, ఇతర బాధ్యతలు నెరవేర్చడం కోసమో ఆడపిల్లలను చదువుకు దూరం చేస్తున్నారు. ఉన్నత విద్యావకాశాలు అందుకు ంటున్న మహిళలు కూడా నూటికి 10 నుండి 30 శాతం మాత్రమే ఉండడం ఇందుకు సాక్ష్యం. పాఠశా లలో కూడా ఆడపిల్లలకు కనీససౌకర్యాలు ఉండడం లేదు.ముఖ్యంగా యుక్తవయస్సు ఆడపిల్లలకు టాయి లెట్లసమస్య అధికంగా ఉంది. పోషకాహార లోపం%శా% నేటికీ ఆడపిల్లలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్య పోషకాహార లోపం. గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ ఆర్థిక సమస్యలతో ఏదో ఒక పనిచేసి కడుపు నింపుకోవాల్సిన దుస్థితి వస్తోంది. ఉన్న ఊర్లో పనులు దొంకక వలసలు పోతున్న ఆడపిల్లలు, అక్కడా రక్షణ లేక లైంగిక దాడుల బారిన పడు తు న్నారు. కనిపించకుండా పోతున్న వారి సంఖ్య వందల సంఖ్యల్లో ఉంది. సామాజిక, ఆర్థిక పరిస్థితిల్లో వచ్చిన మార్పుల ఫలితంగా బాలికలంటే కేవలం కట్నం తెచ్చే యంత్రంగానే పరిగణిస్తున్నారు. తల్లితండ్రులు పిల్లలచదువులపైకన్నా మెచ్యూరిటీ ఫక్షన్లకు పెళ్ళుళ్ళకు ఎక్కువఖర్చుపెట్టడానికే మొగ్గు చూపుతున్నారు.దాంతో ఆడపిల్లల పెళ్లిళ్లు భారంగా మారాయి. దీంతో పేద తల్లి దండ్రులు తప్పని పరిస్థితుల్లో మైనార్టీ తీరకుండానే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారు. దాంతో వారు అతి చిన్న వయస్సులోనే మా తృమూర్తులుగా మారు తు న్నారు. ఫలితంగా భవిష్యత్తులో అనేకరకాల ఆరోగ్యసమస్యల బారిన పడుతున్నారు. భద్రత కరువు.. బాలిక లు విద్యాసంస్థల్లో చదువు కొనసాగిస్తున్న వారికి భద్రత కరువయింది. పసి బాలికలపై కూడా పైశాచిక దాడులు జరుగుతున్నాయి. ప్రైవేటు రంగాల్లో పని చేసే మహిళల పని వేళలు ఎక్కువగా రాత్రివేళల్లో ఉంటుండడం అలా ంటి సమయా ల్లో తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కో వల్సి వస్తోందని, రాత్రి సమయాల్లో బస్టాండుల్లో, రైల్వే స్టేషన్లలో ఆకతాయిల నుంచి తప్పించుకోవడం కష్టం గా మారుతోందని బాలి కలు ,యువతులు వాపోతున్నా రు.అన్నింటా సగంగా పిలిచే మహిళల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహ రిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. బాలికల భవిష్య త్ ఆందోళనకరంఆడపిల్లల్లో నిరక్ష్యరాస్యత, పౌష్టి కాహార లేమి, ఆడపిల్లల అక్రమ రవాణాతో దేశ భవిష్యత్ అంధకారమవుతోంది. సమాజ ప్రగతి తిరోగ మిస్తుంది. అందుకే బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాల్యవివాహాల నియంత్రణ, అక్రమ రవాణా వంటి విషయాలపై అవగాహన కల్పించేందుకు బాలికా దినోత్సవం పేరుతో స్వచ్ఛందసంస్థలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు,

## ఘనంగా జాతీయ బాలికలు దినోత్సవం



**: శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్**

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రో. చైల్డ్ గ్రూప్ అండ్ చైల్డ్ రైట్స్ అద్వకసి ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– ముచ్చువోలులో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘణగా నిర్వహించడం పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ ఆడపిల్లలుపై వివక్ష చూపరాదని, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగల శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయని తెలిపారు. బాలికల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన వివిధ పథకాల గురించి ఆడపిల్లలు రక్షణ గురించి ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు భవిష్యత్ లో భారత్ ను నడిపించేది మహిళలేనని, ఆడపిల్లలను విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. చట్ట సభలలో మహిళా రిజర్వేషన్ లకు సంబంధించిన భారత రాజ్యాంగం యొక్క 106 వ సవరణ చట్టం, ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల ఆధిక్యతను గూర్చి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య శర్మ .వినోద్ కుమార్ . కె చిరంజీవులు నాగరాజు. లలిత .దావూద్ ప్రగతి సిబ్బంది ప్రభాకర్. రామచంద్ర పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ అవగాహనా సదస్సు

**గంగవరం మేజర్ న్యూస్ :** పలమనేరు మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగము వారిచే పలమనేరులోని ప్రభుత్వ బాలికల పాలీటెక్నిక్ కళాశాల యందు బుధవారం జాతీయ బాలికా దినోత్సవము' సందర్భంగా, బాలికల ఆరోగ్యము పరిశుభ్రత మరియు మంచి ఆహారపు అలవాట్లు, అంశము మీద కార్యక్రమము నిర్వహించారు అక్కడి ఏర్పాట్లలో ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కిషోర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ప్రముఖ వక్తగా గంగవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రములోని వైద్యురాలు డాక్టర్ లావణ్య పాల్గొని ఆడపిల్లలు ఆరోగ్యపరంగా తీసుకొనవలసిన జాగ్రత్తలు విపులముగా వివరించారు కార్యక్రమ నిర్వహణ పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కె.రమా దేవి, కోఆర్డినటర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమము ఆడపిల్లలకి ఎంతో ఉపయోగపడుతుందని అంటూ ఇంగినీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం ఆర్ సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టరు డా రాజేంద్ర రెడ్డి ,ప్రిన్సిపల్ డా లక్ష్మీకాంత రెడ్డి పాల్గొన్నారు.




## నాగరాజు గౌడ్ కి నాడర్ మహాజన సభకు ఆహ్వానం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ ...** ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న నాడర్ మహాజన సభకు రావాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ ను బుధవారం ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నాడార్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్ నాడార్ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న నాడార్, ఈడిగ, గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, యాత, ఈళవ, ఎజువా, పూజారి, బిల్లవా, బండారి, షిండే, పాసి, సుంది, సున్ని, కల్బారి జైస్వాల్, ఆహులు వాలియా, కలాల్ తదితర కులస్తులందరూ నాడార్ మహాసభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం గొప్ప చారిత్రాత్మక కలిగిన మధురై భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని, నాడార్ మహాజన సంఘ మహాసభకు సంఘీభావంగా అందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాడారు తిరుపతి అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఉన్నారు.

## సీఎం ను కలసిన సత్యవేడు ఎమ్మెల్యే.



**సత్యవేడు,మేజర్‌న్యూస్..** తిరుపతి,రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి స్వాగతం పలుకుతున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్.

# రమాలపల్లి సత్తెమ్మ సేవలో

## వైసిపి మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి,



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పరమాలపల్లి హరిజనవాడ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సతెమ్మ తల్లి జాతర సం దర్భంగా అమ్మవారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు దర్శించుకున్నారు,ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు పి చంద్రశేఖర్, ఏర్పేడు మండల ఇంఛార్జి గునెరి కిషోర్ రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలేశ, కో ఆప్షన్ మెంబర్ బత్తి సెట్టి, ఏర్పేడు మండల అ ధ్యక్షులు రమణయ్య యాదవ్, సర్పంచ్ పెరుమాళ్, ఉప సర్పంచ్ ఎరయ్య, బాబు, ఢిల్లీ, రాజ్ కుమార్, హారి, పాండయ్యా, నాగార్జున పా ల్గొన్నారు.